దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666



సంపుటి : 24 | సంచిక : 73 | ది.16-5-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు

## సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 6వ ఎస్ఐపిబి సమావేశం

- కూటమి ప్రభుత్వ పాలసీలతో పెట్టుబడులకు దేశ, విదేశీ సంస్థల ఆసక్తి
- 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 33 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 35 వేల మందికి ఉద్యోగావకాశాలు
- ఇప్పటివరకు 6 ఎస్ఐపీబీల్లో 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఒప్పందాలు చేసుకున్న సంస్థల పనుల పురోగతిపై డాష్ బోర్డ్ ద్వారా పర్యవేక్షణ



**అమరావతి,మే 15 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థల ఆసక్తి చూపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుని వెను వెంటనే ప్రాజెక్టుల స్థాపనకు శ్రీకారం చుడుతున్నాయి. ఇప్పటికే కొన్ని సంస్థలు శంకుస్థాపనలు కూడా నిర్వహించగా... మరి కొన్ని కంపెనీలు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకుంటున్నాయి. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామిక వేత్తలను తిరిగి రాష్ట్రానికి రప్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలను ఇస్తున్నాయి. 11 నెలల కాలంలో ఎస్ఐపీబీ ఇప్పటికి 6 సార్లు సమావేశం కాగా, 76 ప్రాజెక్టులకు సంబంధించి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. తాజాగా గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 6వ ఎస్ఐపిబి సమావేశంలో 19 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటికి సంబంధించి రూ. 33 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**ప్రాజెక్టుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ :** ఈ సందర్భంగా సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... 'రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకు వచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలు... ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలి. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలి. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్ర స్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డ్ తీసుకురావాలి. తద్వారా ఏ ప్రాజెక్టు ఏ స్థాయిలో ఉంది అనేది తెలుసుకోవచ్చు. పెట్టుబడులతో పాటు వచ్చిన ఉద్యోగాల వివరాలతో పోర్టల్ రావాలి. ఎస్ఐపిబి సమావేశాల్లో కొత్త పెట్టుబడులకు ఆమోదం తెలపడంతో పాటు... ఇప్పటికే ఆమోదం తెలిపి ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రోగ్రస్ వివరించాలి' అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**50 వేల హెూటల్ రూములు లక్ష్యం :** టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుపై సిఎం చంద్రబాబు మాట్లాడుతూ. ..'టూరిజం సెక్టార్‌లో హెూటళ్లు, రూముల కొరత ఉంది. పెద్దఎత్తున హెూటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుంది. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది మన ముందున్న లక్ష్యం. హెూటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారు. కారవాన్స్‌కు సంబంధించి పాలసీని కూడా సిద్ధం చేసి అమల్లోకి తేవడం ద్వారా కొత్త పర్యాటకులకు కొత్త అనుభూతి కలుగుతుంది. తద్వారా పర్యాటక ఆదాయం కూడా పెరుగుతుంది. ముఖ్యంగా దేవాలయాలకు వచ్చే వారికి మంచి వసతి అనేది చాలా ముఖ్యం. కుటుంబాలతో వచ్చే వారు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలి అనుకుంటారు. రాష్ట్రంలో రద్దీగా ఉండే 21 దేవాలయాల్లో వసతి సౌకర్యం పెంచే చర్యలు తీసుకోవాలి. టెంట్లు (గుడారాలు) ఏర్పాటు చేసి వసతి కల్పించే ప్రాజెక్టులను ప్రారంభించాలి. అదే విధంగా గోదావరి, కృష్ణా నదుల వద్ద నిర్వహిస్తున్న హారతుల కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక శోభ పెంచేలా చేపట్టాలి' అని ముఖ్యమంత్రి సూచించారు. పారిశ్రామికరంగంపై మాట్లాడుతూ... 'వ్యవసాయ వ్యర్థాలను కొన్ని చోట్ల తగలబెడుతున్నారు... దీన్ని నివారించాల్సి

- 7లో

# ఊరుకునే ప్రసక్తే లేదు : కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మే 15 (వార్తాప్రభ) :** దేశంలో గత యూపీఏ హయాంలో ఉగ్రవాద కార్యకలాపాలు అనేకంగా జరిగాయని, అప్పుడు సంఘటనలు జరిగినప్పుడు కేవలం సంతాపాలు ప్రకటించి మరిచిపోయేవారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానిగా మోడీ అధికారం చేపట్టిన తరువాత భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసి, ఐఎస్ఐ నెట్వర్కు అంతం చేసి నూతన అధ్యాయానికి నాంది పలికిందన్నారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మహిళా మోర్చా సమావేశంలో మాట్లాడుతూ భారత్పై దాడి చేస్తే తాము క్యాండిల్ లైట్స్ వెలిగించం, బ్రహ్మోస్ ప్రయోగిస్తాం అనే ధైర్యాన్ని కనబర్చారు. పుల్వామా తర్వాత ఎయిర్ స్ట్రైక్స్, పఠాన్కోట్ తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించారు. పెహల్గామ్లో భార్యల కళ్లముందే భర్తలను ఉగ్రవాదులు క్రూరంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదులను వదిలే ప్రసక్తే లేదని చెప్పిన ప్రధాని మోడీ ఆ మాట ప్రకారమే పాక్లోని ఉగ్రవాద స్థావరాలు, ఇంటిని లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ధ్వంసం చేశారు. కేవలం 23 నిమిషాల్లోనే పాకిస్థాన్ లోని 9 ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశారు. మోడీ మోదీ నాయకత్వంలో 'న్యూ ఇండియా' ఆవిర్భవించిందన్నారు. భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ అద్భుత విజయాన్ని సాధించింది. అమాయకుల ప్రాణాలు పోకుండా ఈ ఆపరేషన్ చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచానికి గుర్తుండిపోయేలా అత్యాధునిక సాంకేతిక సామర్థ్యంతో భారత్ సైనిక శక్తిని చాటింది. ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదు. పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహించినా, భారత సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసినా ఊరుకునే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఈనెల 17న ట్యాంక్ బండ్లో నిర్వహించే తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ర్యాలీని విజయవంతం చేయడానికి మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలు, ఎన్జీవోలు, అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతంగా పాల్గొనేలా పనిచేయాలని సూచించారు.



**ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డల ఆత్మాభిమానం తాకట్టుపెట్టింది :** తెలంగాణ ఆడపడుచులతో విదేశీ వనితల కాళ్లు కడిగించడంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. విదేశీ వనితల కాళ్లను తెలంగాణ మహిళలతో, దళిత, గిరిజన యువతులతో కడిగించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని మండి పడ్డారు. మహిళా సాధికారతకు, మహిళల ధైర్యసాహసాలకు ప్రతీక అయిన రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై, చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్టకరం. సమ్మక్క, సారలమ్మ పుట్టిన గడ్డపై మహిళలకు అత్యంత తీవ్రమైన అవమానం జరిగిందన్నారు. అతిథి దేవో భవ మన విధానం కానీ అతిథిని గౌరవించే క్రమంలో మన మహిళల ఆత్మగౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించడం క్షమార్హం కాదు. ప్రజల గౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడాన్ని తెలంగాణ బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఇందుకు సోనియా, రాహుల్ గాంధీలతోపాటుగా రేవంత్ రెడ్డి భారతీయ మహిళలకు, తెలంగాణ మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# స్వచ్ఛ పల్లెలతోనే స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధ్యం

- డ్వాక్రా మహిళలకు గ్రామాల్లో 'తడి చెత్త' నిర్వహణ బాధ్యత
- ఏజెన్సీలు 'పొడి చెత్త'ను సేకరించేలా త్వరలో టెండర్లు
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 'సర్క్యులర్ ఎకానమీ పాలసీ' రూపొందించాలని నిర్దేశం



**అమరావతి, మే 15 (వార్తాప్రభ) :** వ్యర్థాల సమర్థ నిర్వహణతో రాష్ట్రంలోని అన్ని గ్రామాలను స్వచ్ఛంగా మలిచేలా కార్యాచరణ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ప్రతీరోజూ ఇళ్ల నుంచి చెత్తను సేకరించి తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చేలా, పొడి చెత్తను ఏజెన్సీలకు అప్పగించేలా చూడాలని చెప్పారు. ఇందుకు సంబంధించి ఏజెన్సీలను ఆహ్వానించేందుకు వచ్చే నెలలో టెండర్లు పిలవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే తడి చెత్తను ఎక్కడికక్కడ ఎరువుగా మార్చేలా డ్వాక్రా మహిళలకు బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లోనూ, అలాగే జిల్లాకు రెండు చొప్పున రాష్ట్రంలో మొత్తం 52 క్లస్టర్లు ఏర్పాటు చేసి... చెత్తను గ్రేడింగ్ చేసి దానిని కావాల్సిన ఏజెన్సీలకు విక్రయించడమో, లేదా అక్కడ నుంచి చెత్తను తరలించడమో చేయాలన్నారు. ఏ పంచాయతీలోనూ చెత్తను తీసుకువచ్చి రోడ్డుపై వేయడానికి వీల్లేదని చెప్పారు. సర్క్యులర్ ఎకానమీపై గురువారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించిన పంచాయతీలకు, వ్యక్తులకు అక్టోబర్ 2న అవార్డులు అందించాలని సూచించారు. 2026 అక్టోబర్ 2 కల్లా మొత్తం వ్యవస్థ గాడిలో పడాలన్నారు.

**'జీరో వేస్ట్' ప్రభుత్వ విధానం :** 'జీరో వేస్ట్ అనేది మన లక్ష్యంగా ఉండాలి. ప్రతి పంచాయతీలో అమలు చేసేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయండి. స్వచ్ఛాంధ్రప్రదేశ్, కాలుష్య నియంత్రణ మండలితో కలిసి పంచాయతీరాజ్ శాఖ సమన్వయం చేసుకోవాలి. ఎలక్ట్రిక్ వెహికల్స్ ఏర్పాటు చేసి చెత్తను కలెక్ట్ చేసే అంశాన్ని పరిశీలించాలి. వ్యవసాయ వ్యర్థాలతో పాటు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో వచ్చే వ్యర్థాలు సర్క్యులర్ ఎకానమీకి దోహదం చేసేలా అధ్యయనం జరగాలి. 'సర్క్యులర్ ఎకానమీ పాలసీ' రూపొందించాలి. సర్క్యులర్ ఎకానమీలో ముందున్న రాజస్థాన్ మోడల్‌ను పరిశీలించాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు. మరోవైపు, నెల్లూరు, రాజమండ్రి, కడప, కర్నూలులో ఏర్పాటు చేస్తున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

# నీ మూర్ఖత్వం వల్ల అధికారులు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి : రేవంత్ పై కేటీఆర్ విమర్శ



**హైదరాబాద్ , మే 15 (వార్తాప్రభ) :** కంచగచ్చిబౌలి భూముల వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూర?త్వం వల్ల అధికారులు జైలుకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇక్కడ పర్యావరణ విధ్వంసానికి తాను బాధ్యుడిని కాదని రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదని రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలన్నారు. సీఎం దుష్ప్రవర్తనతో తెలంగాణ ప్రభుత్వ అధికారులను సుప్రీంకోర్టు హెచ్చరించిందన్నారు. కంచగచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచె గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలని లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవన్నారు. కంచె గచ్చిబౌలి భూములను అమ్మి పది వేల కోట్ల రూపాయల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మకద్రోహమేనని, సెలవుదినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనేనని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిందన్నారు. కంచె గచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందేని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టించిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన పది వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# అందరికీ ఉద్యోగ అవకాశాలు అద్భుతం - మంత్రి కొల్లు రవీంద్ర

- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి కృష్ణా యూనివర్సిటీలో అచీవర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర




**మచిలీపట్నం,మే 15 (వార్తాప్రభ) :** కృష్ణా విశ్వవిద్యాలయంలో ఫార్మసీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించడం అద్భుతం అని రాష్ట్ర గనులు , భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసించారు. గురువారం డా బిఆర్ అంబేద్కర్ అకడమిక్ బ్లాక్ లోని రవీంద్రనాథ్ ఠాగూర్ సమావేశపు మందిరంలో మొదటిసారి ఏర్పాటు చేసిన అచివర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వవిద్యాలయంలో చదువును పూర్తి చేసుకుని ప్రాంగణ ఎంపికల ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన యువతకు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి ఉద్యోగ నియామక పత్రాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకోర్చి పిల్లలను చదివిస్తారని, చదువు పూర్తి చేసుకుని ఉద్యోగం సాధిస్తే వారి తల్లితండ్రులను గర్వపడేలా చేసినవారవుతారని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ఎవరైతే వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారో వారు తప్పక అభివృద్ధిని సాధిస్తారన్నారు. రూ. 45 కోట్లతో విశ్వవిద్యాలయంలో సర్వ సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. పల్లె తుమ్మలపాలెం గ్రామంలో మెగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, దీని ద్వారా పెద్ద మొత్తంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. త్వరలోనే మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తికానున్నదని, ఈ నేపథ్యంలో పోర్టు ఆధారిత పరిశ్రమలు వస్తాయని, యువత ఇతర నైపుణ్యాలు అభివృద్ధి చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. ప్రపంచంలో అత్యధిక యువశక్తి కలిగిన దేశం భారతదేశమని, యువత వినూత్నంగా ఆలోచిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, ఆ దిశగా యువత కృషి చేసి అభివృద్ధి చెందాలని సూచించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, సంవత్సరాలు తరబడి ఒకే ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదని, ఇతర ఉద్యోగ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. ఇంజినీరింగ్, డాక్టర్ కోర్సుల వైపు కాకుండా ఇతర రంగాలను ఎంచుకోవడం కూడా చాలా అవసరం అన్నారు. స్వీయ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఉద్యోగాలు పొందిన యువతకు ఈ సందర్భంగా సూచించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఏడాదికి తొమ్మిది లక్షల రూపాయలు ప్యాకేజీతో ఎంపిక అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొంత మంది విద్యార్థులు ఏడు, నాలుగు ఉద్యోగాలు పొందడం ఇక్కడ పనిచేస్తున్న అధ్యాపకుల పనితీరుకు నిదర్శనమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్దమొత్తంలో ప్యాకేజ్ ద్వారా ఉద్యోగం పొందిన విద్యార్థులను మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సత్కరించారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థుల తల్లితండ్రులకు సత్కారం చేసి వారి చేతులమీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య), నెక్స్ట్ హబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిఈఓ సాయికృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, పలువురు ఆచార్యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కూటమి మధ్య చిచ్చుకు వైసిపి కుట్రలను తిప్పికొట్టండి
- రెడ్ బుక్ మరువను... కేడర్ ను ఇబ్బంది పెట్టిన వారిని వదలను
- సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తా... పనిచేసే వారిని గుర్తిస్తా
- మన పెద్దపండుగ మహానాడును విజయవంతం చేయండి
- గుంతకల్లు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్



**గుంతకల్లు,మే 15 (వార్తాప్రభ) :** ప్రతి కార్యకర్త మన ప్రభుత్వం చేసింది చెప్పుకోవాలి, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా 4వేల పెన్షన్ ఇవ్వడం లేదు. అవ్వతాతలకు అండగా నిలిచేందుకే పెన్షన్ పెంచాం, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం. వాటిగురించి పార్టీ కార్యకర్తలంతా ప్రజల్లోకి వెళ్లి మాట్లాడాలని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం గుత్తి సమీపంలోని రామరాజుపల్లి లో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ.. ..అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే కసితో పనిచేయాలి. బాబు సూపర్ %-% 6, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీలో పార్టీ తరపున పలు హామీలు ఇచ్చాం. ఒక్కొక్కటిగా వాటిని అమలుచేసేం దుకు చర్యలు తీసుకుంటున్నాం. 11నెలల ప్రజాప్రభుత్వంలో వృద్ధాప్య పెన్షన్ 4వేలకు, వికలాంగ పెన్షన్ 6వేలకు పెంచాం. రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలితీర్చే అన్నక్యాంటీన్లు ప్రారంభించాం. ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఈ పథకంలో నిబంధనలు సడలించి లబ్ధిదారుల ఎకౌంట్ లో నేరుగా డబ్బులు చేయాలని నిర్ణయించాం. మత్స్యకారులకు ఆర్థికసాయం అందించాం, చేనేతలకు 200 యూనిట్ల విద్యుత్ ఇచ్చాం. రోడ్లపై గుంతలన్నీ పూడ్చుకుంటూ వస్తున్నాం. జూన్ మాసంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ఇస్తాం. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ముందుకెళ్తున్నాం.

**వైసిపి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి..** మన ప్రభుత్వం స్కూళ్లు మూసివేస్తుందని వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోంది. ఒక్క పాఠశాలను కూడా మూయడం లేదు. అది మన లక్ష్యం కాదు. ఒక క్లాస్ కు ఒక టీచర్ ఉండాలన్నదే మన ధ్యేయం. మన ప్రభుత్వంలో వచ్చేనాటికి కేవలం 1200 స్కూళ్లలో క్లాసుకో టీచర్ ఉంటే, ఇప్పుడు 9800 మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఉన్నాయి. గతంలో ప్రభుత్వ స్కూళ్లలో 45లక్షల మంది విద్యార్థులు ఉండగా, ఇప్పుడు 33లక్షలకు పడిపోయారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతాం. మంత్రి నారాయణ సహకారంతో ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో మంచి ఫలితాలు వచ్చాయి. మన ప్రభుత్వం జూన్ మాసానికి సంవత్సరం అవుతుంది. జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తాం. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా అన్నీచేస్తాం. బిజెపి, జనసేన పార్టీతో కలిసి పొత్తుతో పోటీచేశాం. నామినేటెడ్ పదవుల విషయంలో వారితో మాట్లాడి పదవులు ఇస్తున్నాం. కొందరు వైసిపి వాళ్లు అపోహలు సృష్టిస్తున్నారు, వక్ఫ్ సవరణలు ప్రతిపాదించి ముస్లిం సోదరులకు అండగా నిలిచాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత టిడిపి చూసుకుంటుంది. జనసేన తో కలిసి పోటీ చేశాం, భవిష్యత్తులో కలిసే ప్రయాణం చేస్తాం, మా మధ్య ఎలాంటి అరమరికలు లేవు. ఈరోజు మనం తలెత్తుకుని తిరగడానికి కేంద్ర సహకారం కారణం. దేశవ్యాప్తంగా విశాఖ స్టీల్ తప్ప అన్ని ప్రైవేటీకరిస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సాయం చేస్తున్నారు. వైసిపి వాళ్లు చిచ్చుపెట్టాలని చూస్తారు, సమర్థవంతంగా తిప్పికొట్టండి.

**5పళ్లలో చేయలేనిది 11నెలల్లో చేశాం..** యువగళం పాదయాత్ర చేసినపుడు కార్యకర్తల అభీష్టం మేరకు కష్టపడిన కార్యకర్తలను గుర్తించడానికి మీ ముందుకు వస్తున్నా. కార్యకర్తల పనితీరును టెక్నాలజీకి అనుసంధానం చేస్తే ఎవరు పనిచేస్తారో తెలుస్తుందని నేను ఆనాడే చెప్పా. దీనివల్ల ఎవరు పనిచేస్తున్నారో స్పష్టంగా తెలుస్తుంది. ప్రభుత్వ కార్యక్రమానికి వచ్చే ముందు క్లస్టర్, గ్రామ, మండల నేతలను కలుస్తానని చెప్పిన మేరకు రేపు మెగా సోలార్ పార్కు శంకుస్థాపనకు వచ్చే ముందు ఇక్కడకు వచ్చా. అయిదేళ్లలో వైసిపి ప్రభుత్వం చేయలేనిది 11నెలలో చేసి చూపించాం. కరెంటు చార్జీలు పెంచమని చెప్పాం. జగన్ నిర్వాకం వల్లే ట్రూ అప్ చార్జీలు వేయాల్సి వస్తోంది. దీనిపై మనం మాట్లాడకపోతే దెబ్బతింటాం. 16,347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ ఇచ్చాం. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి. అనంతపురానికి రూ. 22వేల కోట్ల విలువైన భారీ సోలార్ విండ్ ప్రాజెక్టు వస్తోంది. విశాఖకు టిసిఎస్ డెవలప్ మెంట్ సెంటర్ వస్తోంది. రాబోయే అయిదేళ్లలో మనపిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. పార్టీ కార్యకర్తలంతా ప్రభుత్వపరంగా చేపట్టే అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

**అందరి కష్టంతో చరిత్రను తిరగరాశాం..** పార్టీ

- 7లో

## కుటుంబ సంక్షేమ పథక సంఘీభావ విరాళం పంపిణీ



**గిద్దలూరు,మే 15 (వార్తాప్రభ) :** గిద్దలూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గిద్దలూరు మండల అధ్యక్షులు డాక్టర్ మొ్ర్రి. పిచ్చయ్య అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహించారు. గిద్దలూరు మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల, వెంకటాపురంలో ఉపాధ్యాయుని గా పనిచేస్తూ అనారోగ్య కారణంగా మరణించిన పాలుగుళ్ళ కిరణ్ కుమార్ రెడ్డి యొక్క కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ పథక సంఘీభావ విరాళం ?200000/- రూపాయలను సంఘ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేసి స్వర్గీయ కిరణ్ కుమార్ రెడ్డి గారితో వారికున్న అనుబంధాన్ని స్మరించుకొనడమైనది. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి సంఘ పరమైన కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొని సంఘ అభివృద్ధికి కృషి చేశారన్నారు. వీరి కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థికపరమైన విషయాలకు తమ యూనియన్ ద్వారా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారారణరెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, గౌరవాక్షులు రమణారెడ్డి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి మరియు సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై పశుదాన పంపిణీ




**హనుమాన్ జంక్షన్,మే 15 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో 1100 రూపాయలు కలిగిన కామధేను పశు దానాను సబ్సిడీపై 555 రూపాయలకు పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం సంయుక్తంగా వీరవల్లి, అంపాపురం, బండారుగూడెం, తిప్పనగుంట, సిరివాడ సంబంధించి సుమారు 80 మంది రైతులకు ఆరు టన్నుల దానాను అందజేయడం జరిగిందని బాపులపాడు ఏడి శ్రవణ్ కుమార్ అంపాపురం పశువైద్య అధికారి డాక్టర్ దుర్గాభవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి కామారెడ్డి రాజేష్, కోడూరుపాడు మాజీ సర్పంచ్ ఆర్నేపల్లి సూరిబాబు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడే బోయిన బాబి, వీరవల్లి ఉప సర్పంచ్ లంక అజయ్ కుమార్, రైతులు సూరెడ్డి బెనర్జీ, అంబాపురం పాల సొసైటీ అధ్యక్షుడు గోళ్ల సత్యనారాయణ, ఆర్నేపల్లి వెంకటేశ్వరరావు, పాండురంగారావు, కరణంరవి, రెడ్డి నాగేశ్వరరావు, బి వెంకటేశ్వరరావు, ఎల్ఎస్ఏ బాబురావు, యానిమల్ హస్బండ్రీ వై పార్వతి, రవికుమార్, సామ్రాజ్యం తదితర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మోడల్ విలేజ్ నరసాపురం గ్రామం

● ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు



**విస్సన్నపేట,మే 15 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామం సకల హంగులతో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు టిడిపి ప్రభుత్వ పరిపాలన సాక్ష్యం కానున్నదని ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుద్దయ్య) మీడియా సమావేశంలో తెలియజేశారు. గ్రామంలో పీహెచ్ సి ఏర్పాటు పశువుల ఆసుపత్రి పునర్ నిర్మాణం టిటిడి కళ్యాణ మండపం ఏర్పాటు తాతకుంట్ల పంచాయితీ మిట్టగూడెం రోడ్డు అంబేద్కర్ విగ్రహం నుండి వయా మారేమండ నరసాపురం రోడ్డు వరకు, పశువుల ఆసుపత్రి రహదారి నుండి జడ్పీ హైస్కూల్ విద్యుత్.సబ్ స్టేషన్ల మీదుగా కలగర గ్రామ నడకదారి వరకు రోడ్లు ఏర్పాటుకు అంచనాలు పంపడం జరిగింది అన్నారు. అతి స్వల్ప కాలంలోనే సకల సౌకర్యాలతో నైనానందకరంగా మరపురాని మరువలేని మధురమైన మహోన్నత గ్రామంగా మన నరసాపురం గ్రామం విరాజలనున్నదని( బుద్దయ్య )చెప్పారు.

## గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా గుడిమెట్ల శంకర్ ఏకగ్రీవం



**పెనుగంచిప్రోలు, మే 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని మక్కపేట రోడ్డు లోఉన్న తాంబరేణి పంక్షన్ హాల్ నందు గురువారం రాత్రి పెనుగంచిప్రోలు గ్రామ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మండలం వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు అధ్యక్ష తన నిర్వహించిన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితి గాజగ్గయ్యపేట నియోజకవర్గం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తన్నీరు నాగేశ్వర రావు హాజరైన్నారు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామంలో బలోపేతం కావాలి అంటే సరియైన నాయకుడిని ఎన్నుకోవాలని కార్యకర్తలు అందరూ ఏకాబీ ప్రయం తో బీసీ వర్గానికి చెందిన గుడిమెట్ల. శంకర్ ను పెనుగంచిప్రోలు గ్రామ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ గ్రామం లో బలోపేతం చేశాందుకు నావంతు కృషి చేస్తానని పార్టీ కార్యకర్తలకు ఏలాంటి సమస్యలు వచ్చినా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం, నియోజకవర్గం ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వర రావు పిలుపు మేర పనిచేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఎంపిపి. ల సంఘం అధ్యక్షులు మార్కాపూడి. గాంధీ. జెడ్ పిటి సి ఊట్ల. నాగమణి, మాజీ మండల అధ్యక్షులు ఊట్ల. నాగేశ్వర రావు. బీసీ కోర్పొరేషన్ మాజీ అధ్యక్షులు సోబాయి గుడెం గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు.బత్తుల. రామారావు, పూసల సంఘం డైరెక్టర్ చేని కుమారి. ఎంపిటిసి చాట్ల సుశీల. దేరంగుల. శ్రీనివాసరరావు, కోయ. బాబీ,నాగబాబు,సోమయ్య,కొత్త పల్లి. పెంటయ్య,బొడ్డు. రవి. చేని. రాంబాబు,వెంకట్.తదితరులు పాల్గొన్నారు.

## మల్లవల్లి పారిశ్రామిక వాడలో మౌలిక వసతుల కల్పనకు కృషి యార్లగడ్డ





**హనుమాన్ జంక్షన్,మే 15 (వార్తాప్రభ) :** బాపులపాడు మండల పరిధిలోని మల్లవల్లి గ్రామంలో లోని మోడల్ ఇండస్ట్రియల్ పార్కులో మౌలిక వస్తువులు కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బుధవారం రాత్రి పారిశ్రామిక వాడలోని హరిత ట్రాన్స్ఫార్మర్ ను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ఫార్మర్లు తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమైన యార్లగడ్డ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులు గొట్టుముక్కల రవికుమార్ మాట్లాడుతూ ఈ పారిశ్రామికవాడలో విద్యుత్ అవాంతరాలను నివారించటానికి 220 కే.వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం అత్యవసరమని, గతంలో సబ్ స్టేషన్ మంజూరైనప్పటికీ ఏపీఐఐసీ భూమిని కేటాయించకపోవడంతో నిర్మాణం ఆగిపోయిందని ఎమ్మెల్యేకు వివరించారు. పారిశ్రామిక వాడ పక్క నుంచి విద్యుత్తు లైన్ ఉన్నందున ప్రభుత్వానికి ఖర్చు తక్కువ అవుతుందని కేవలం ఐదు ఎకరాలు భూమి కేటాయిస్తే సబ్ స్టేషన్ నిర్మించుకోవడానికి వీలవుతుందని తెలిపారు. ప్రస్తుతం 4 వేల మంది కార్మికులు ఈ పారిశ్రామిక వాడలో పనిచేస్తున్నప్పటికీ సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఇంత పెద్ద పారిశ్రామిక వాడలో ఏపీఐఐసీ పరిపాలన భవనాన్ని కూడా నిర్మించకపోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా ఇక్కడ పోలీస్ అవుట్ పోస్ట్, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, నీటి కొరత లేకుండా చూడాలని కోరారు. వీరి సమస్యలను సావధానంగా విన్న యార్లగడ్డ ఈ సమస్యలన్నిటి పరిష్కారానికి పాటుపడతానని అవసరమైతే అసోసియేషన్ ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి మురళీధర్, కార్యదర్శి ఫణీంద్ర కుమార్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం అర్ధరహితం...

● వైసీపీ కౌన్సిలర్ల తీరును ఖండించిన పట్టణ టిడిపి నాయకులు



**పెడన,మే 15 (వార్తాప్రభ) :** పెడన పురపాలక సంఘ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని వైసిపి కౌన్సిలర్లు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు వినతి పత్రం ఇవ్వడం హాస్యాస్పదమని పట్టణ టిడిపి నాయకులు అన్నారు. స్థానికంగా గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య పట్టణ నాయకులు కమ్మగంటి వెంకటేశ్వరరావు పరసా జితేంద్ర యర్రా రాజా మాట్లాడుతూ ఆర్.ఎస్ నెంబర్ 366/1 బిలో ఉన్న 0.18 సెంట్లు ఆక్రమించుకుని అమ్ముకున్నారనే ఆరోపణని ఖండించారు. ప్రతిరోజు కమీషనర్ తో అంటకాగుతూ పబ్బం గడుపుకుంటున్న మీరు తిరిగి కమిషనర్ సహకరించటం లేదని ఫిర్యాదు చేయడాన్ని ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలని ప్రశ్నిస్తున్నాం అన్నారు. అక్రమ లేఅవుట్ దారులను మున్సిపల్ కమిషనర్ రక్షిస్తున్నాడు అంటూ పేర్కొంటున్న ఈ వైసీపీ కౌన్సిలర్ లకు గత నాలుగు సంవత్సరాలుగా ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. పురపాలక సంఘ పరిధిలో గడిచిన 4 సం.లుగా అనేక మార్గాల ద్వారా అక్రమాలకు పాల్పడిన పాలకవర్గ తీరును ప్రశ్నించినందుకే విజిలెన్స్ రిపోర్టులో ఉన్న దానికి మసిపూసి వేణుగోపాలరావు పై చర్యలు తీసుకోవాలంటూ గత 4 మున్సిపల్ సమావేశాలలో అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని వివరించారు. ఇదే కౌన్సిలర్లు 2017 విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారికి ఫిర్యాదు చేస్తే విజిలెన్స్ రిపోర్టులో మషాయితి ప్రకారం ఉన్న 18 సెంట్లు స్వాధీన పరుచుకోమని రిపోర్టులో పేర్కొనగా 2018లో పెడన తహసిల్దారు వారు సదరు 18 సెంట్లు స్వాధీనం చేసుకుని మున్సిపల్ కమిషనర్ అప్పగించడం జరిగిందని అన్నారు. పురపాలక సంఘ పరిధిలో 43 మంది అక్రమ లేఔట్ దారులు ఉన్నారని బోర్డు పెట్టిన మీరు అందులో ఒక్క వేణుగోపాల్ రావు మీద మాత్రమే ఎందుకు ఆరోపణలు చేస్తున్నారని నిలదీశారు. పురపాలక సంఘం నిబంధనల ప్రకారం ఏ వ్యక్తి మీద కక్షపూరితంగా కౌన్సిల్ తీర్మానాలు చేయకూడదనే నిబంధనకు విరుద్ధంగా మెజార్టీ ఉందని అహంభావంతో వేణుగోపాల రావు మీద తీర్మానం చేయాలంటూ ప్రతి సమావేశంలో గందరగోళం సృష్టిస్తున్న వైసిపి కౌన్సిలర్ల టీడీపీ నాయకులు ఆక్షేపించారు. పెడన పురపాలక సంఘం విజిలెన్స్ రిపోర్టు ప్రకారం ఆర్ఎస్ నెంబర్ 366/1బిలో ఉన్న 18 సెంట్లు స్థలాన్ని ఎప్పుడో స్వాధీనం చేసుకుందని 9వ వార్డు కౌన్సిలర్ అడిగిన ప్రశ్నకు పురపాలక సంఘం ఎండార్స్మెంట్ ఇచ్చిందని అన్నారు. లోకాయుక్త పరిధిలో ఉన్న అంశాన్ని కౌన్సిల్లో చేర్చకూడదని కమిషనర్ తెలిపినప్పటికీ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి కమిషనర్ పై ఫిర్యాదు చేయడం ద్వారా ఎలాగైనా కమిషనర్ని లొంగదీసుకోవడానికే అని అన్నారు. మున్సిపల్ ఉన్నతాధికారులను కలిసి అభివృద్ధి కోసం పట్టణంలో రోజురోజుకు తీవ్రవుతున్న ట్రాఫిక్ సమస్య సిబ్బంది కొరత మంచినీటి డ్రైనేజ్ పథకాల పైన కానీ అభివృద్ధి పనులు కోసం కావాల్సిన నిధులు కోసం కానీ ఇప్పటివరకు ఎందుకు వినతిపత్రం ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. పట్టణ అభివృద్ధి కన్నా రాజకీయ వ్యక్తిగత కక్షలే వైసిపి కౌన్సిలర్లకు ప్రధానమని ఆరోపించారు.

## డెంగ్యూ నివారణ పై అవగాహనా సదస్సు




**అమలాపురం,మే 15 (వార్తాప్రభ) :** మే 16 న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు, నివా రించే మార్గాలను తెలుపుతూ విస్తృత ప్రచారం గావించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి తెలిపారు.ఛ గురువారం స్థానిక కలెక్టరేట్ నం దు ప్రచార బ్యానరును ఆమె ఆవి ష్కరించారు ఈ, సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్త ఆదేశాల మేరకు జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహిం చాలన్నారు డెంగ్యూ వ్యాధి దోమ ల ద్వారా సంక్రమించే వైరల్ వ్యాధిని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రుమూడు పద్ధతులను పాటించి డెంగ్యూ ను ఓడించాల న్నారు. పరిఉ శుభ్రతను పాటిస్తూ పాత్రలపై మూతలు ఉంచాలన్నారు ఇంటి చుట్టుపక్కల దోమల ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో పరిశీలించి జాగ్రత్తలు పాటించాలన్నారు. డెంగ్యూ జ్వరంపై అవగాహన కల్పించాలన్నారు. నివారణ పెరుగుతున్న డెంగ్యూ కేసులను దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ జ్వరం గురించి అవగాహన పెంచడానికి ఈ దోమల ద్వారా సంక్ర మించే వైరల్ వ్యాధికి వ్యతిరేకంగా నివారణ చర్యలను ప్రోత్సహించ డానికి ప్రతి ఏడాది , జాతీయ డెంగ్యూ దినోత్సవం డెంగ్యూ జ్వరాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సమా జంలో చైతన్యం చురుకైన ఆరోగ్య సంరక్షణ చర్యలు బలమైన ప్రజారోగ్య మౌలిక సదుపాయాల అవసరాన్ని గుర్తు చేస్తుంద న్నారు. డెంగ్యూ జ్వరం వ్యాప్తిని ఎదుర్కోవడానికి నియంత్రిం చడానికి నిరంతర ప్రయ త్నాలను ప్రభుత్వాలు చేపట్టాయన్నారు. డి ఎం.అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం.దుర్గారావు దొర మాట్లాడుతూ డెంగ్యూ దోమల ద్వారా సంక్రమించే వైరల్ గురించి అవగాహన కల్పించడానికి నివారణ, విద్య, ముందస్తు జోక్య వ్యూహాల ద్వారా సమిష్టి చర్యను ప్రోత్సహించ డానికి ఈ దినోత్సవాన్ని అంకితం చేయడమైనద న్నారు.డెంగ్యూ జ్వరం వ్యాప్తిని నియంత్రించ డానికి చేస్తున్న నిరంతర ప్రయ త్నాలు అవగాహన కల్పించడానికి నివారణ, ముందస్తు జోక్య వ్యూహా ల ద్వారా సమిష్టి చర్యలను ప్రోత్సహించడానికి వైద్య సంసిద్ధతకు కీలకమైన వేదికగా నిలుస్తుందన్నా రు. ప్రాణాంతక వ్యాప్తిని నివారిం చడానిక పౌర సంస్థలను సమీకరించి, వ్యాధికి వ్యతి రేకంగా నివారణ పద్ధతులపై పౌరులలో సంసిద్ధతను మెరుగుపరచడానికి అప్ర మత్తతను ప్రోత్సహించడానికి ఇదొక ప్రయత్న మన్నారు. ప్రమాదకరమైన డెంగ్యూ నుండి రక్షణ పొందేందుకు. డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి అంకితమైన ఈ దినోత్సవం రోజున వ్యాధి నిఘా కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలని గుర్తింపు విషయంలో అనుసరించాల్సిన లక్షణాలు, కారణాలపై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వరరావు ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పై రైతులకు అవగాహన కల్పించాలి : నందిగామ ఆర్డీఓ బాలకృష్ణ



**పెనుగంచిప్రోలు, మే 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతాల గ్రామం నందు జరుగుచున్న రీసర్వే ను నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ )కే. బాలకృష్ణ పరిశీలించియున్నారు.రీసర్వేపై రైతులకు అవగాహనా కలిపించి అందరు రైతులు రీసర్వే కార్యక్రమంనుఉపయోగించుకునేలా చూడాలి అని తెలియజేశారు. రీసర్వే నందు ఎటువంటి తప్పులు జరగకుండా చూడాలి అని, రైతులు అందరు సహకరించాలి అని తెలిపా రు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్స్పెక్టర్ అఫ్ సర్వేయర్ వెంకట స్వామి , మండల సర్వేయర్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వో లు, రైతులు పాలుగొన్నారు.

## మున్నేటి బ్రిడ్జి పై ట్రాఫిక్ జాంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు



**పెనుగంచిప్రోలు,మే 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మున్నేటి బ్రిడ్జి పై గురువారం ట్రాఫిక్ జాం కావడంతో ట్రాఫిక్ లో శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ వాహనం కూడా ట్రాఫిక్ లో ఉండి పోయినది. విలువైన సమయం కు కూడా అంతరాయం. వారి గన్ మెన్ సుమారు 15 నిమిషాల పాటు ట్రాఫిక్ క్లియర్ చేస్తూ విధులు నిర్వహణ.లింగాల మునేటి పై ఉన్న కాజ్ పై మరమ్మత్తుల కారణంగా వత్సవాయి నుండి వాహనాలు మళ్లింపు కారణంగా ట్రాఫిక్ కు ప్రత్యేక సిబ్బంది విధులకు కేటాయించాలని వాహన ప్రయాణికులు సూచనలు. వాహన దారులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరుతున్నారు. పెనుగంచి ప్రోలు లో శ్రీ తిరుపతమ్మ వారి పుణ్య క్షేత్రం ఉండుట వలన ప్రతి రోజు భక్తులు వేలసంఖ్యలో వివిధ వాహణాల్లో పెనుగంచిప్రోలు కు వస్తుంటారు. శుక్రవారం, ఆదివారం,వేల సంఖ్యలో వాహనాలు వస్తుంటాయి. ఆలయం వద్ద నుండి మున్నేటి కాజ్ వే పై నుండి పంక్షన్ హాల్సు వేళ్ళ టుంటాయి అందువల్ల ఎక్కడ ట్రాఫిక్ ఆగకుండా స్థానిక పోలీసు వారు తగ్గు చర్యలు తీసుకోవాలని వాహన సోదకులు కోరుకుంటూన్నారు.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మంత్రి పార్థసారథి




**విస్సన్నపేట,మే 15 (వార్తాప్రభ) :** తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ వైభవ్ జ్యూయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు జన్మదినోత్సవ కార్యక్రమాలలో గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుగంధాది పరిమళాలు వెదజల్లే పూలదండలతో పట్టు శాలువాలతో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. కేకు కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల గౌరవ అధ్యక్షులు గోళ్ళ వెంకట గురునాధరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కుక్కడపు శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, గోళ్ళ జగదీష్ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్ గోళ్ళ జగదీష్ మండల బిజెపి అధ్యక్షులు గంగిశెట్టి మధు తిరువూరు మున్సిపల్ కార్పొరేటర్ నాళ్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులైన బాలురకు సదవకాశం

**జి.కొండూరు,మే 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విభిన్న ప్రతిభావంతులు హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కృష్ణా జిల్లా వారి ఆధ్వర్యంలో, ఎల్.బి.ఎస్ నగర్, పాయకాపురము, విజయ-వాడ నందు నడపబడుచున్న బాలుర వసతి గృహంలో మూడవ తరగతి నుంచి పీజీ వరకు చదువు కొనుటకు గాను శారీరక, బధిర, దృష్టిలోపం కలిగిన విభిన్న ప్రతిభావంతులైన బాలురకు ప్రవేశము కల్పించబడునని ఎంపిడివో బి.వి. రామకృష్ణ నాయక్ గురువారం ప్రకటనలో తెలిపారు.ఈ వసతి గృహంలో విద్యార్థులకు దుస్తులు, భోజనముతోపాటు వసతి, నోటు పుస్తకములు, బెడ్డింగ్ మెటీరియల్, సౌందర్య పోషణ ఖర్చులు ఉచితముగా ప్రభుత్వం వారు నిర్దేశించిన మేరకు అందజేయటం జరుగుతుందని తెలియజేశారు.అలాగే నర్సింగ్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఈ బాలుర వసతి గ్రహమునందు ప్రవేశముల కొరకు ఇతర వివరముల కొరకు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులను మరియు విద్యా మరియు సంక్షేమ సహాయకులను లేదా ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల బాలుర వసతి గృహము వార్డెన్ గ్రేడ్-1 ఎన్.నాగస్వర్ణ (ఫోన్ నెంబర్ 9618972097) ని సంప్రదించాల్సిందిగా కోరారు.

## ప్రతీ పేద కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడానికే ముఖ్యమంత్రి సహాయ నిధి: ఎమ్మెల్యే కొండబాబు




**కాకినాడ,మే 15 (వార్తాప్రభ) :** వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి మంజూరు అయిన సుమారు రూ.4 లక్షల చెక్కులను ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్వగృహం నందు గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విప్పర్తి రఘువీర్,వాడముదుల సత్యవతి,అంబటి వినయ్ కుమార్, కర్రీ భైరవ స్వామి,బలసడి మల్లికార్జున్ లకు అందజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క పేద కుటుంబానికి మెరుగైన వైద్య సదు-పాయం అందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆర్తుల నిరంతర వైద్య సేవ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఉండి అందించు ఆర్థిక సహాయం పేద వర్గాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సంగాని నాగూర్,గాది శివరామకృష్ణ,మేడిశెట్టి చిన్ని,నర్వ చంద్రశేఖర్, తుమ్మల సునీత, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ లైన్ల మరమ్మతులు





**గన్నవరం,మే 15 (వార్తాప్రభ) :** ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ లైన్ల మ-రమ్మతులు చేపట్టారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ నుండి రైతుల వ్యవసాయ భూముల మీదుగా పెనమలూరు వెళ్లే డొంక రోడ్లో విద్యుత్ స్తంభాలు పక్కకి ఒరిగిపోయి కూలిపోయే స్థితికి చేరగా విద్యుత్ తీగలు కిందకి వేలాడుతూ ప్రమాద భరితంగా మారాయి. దీంతో ఈ డొంక రోడ్ల ప్రయాణించే రైతులు ప్రాణాల అరచేతిలో పెట్టుకొని ప్రాణ భయంతో రాకపోకలు సాగిస్తున్నారు. దీర్ఘకాలంగా వేధిస్తున్న ఈ విద్యుత్ తీగల సమస్య ను రైతులు ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన ఈ విద్యుత్ లైన్లను మరమ్మత్తులు చేసి వారం రోజుల్లో సమస్య పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. యార్లగడ్డ ఆదేశాల మేరకు గురువారం ఉదయం రంగంలో దిగిన విద్యుత్ శాఖ అధికారులు తమ సిబ్బందితో కలిసి ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలను నిలబెట్టి విద్యుత్ తీగలను సరి చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు రైతులు, ప్రజలు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉపాధి హామీ కూలీలు కష్టజీవులు!!

● కుక్కలగూడూరు గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం ● నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే అండగా నిలుస్తారు ● మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ రామగుండం: మే 15 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉపాధి హామీ కూలీలు కష్టజీవులు అని మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు గురువారం రామగుండం నియోజకవర్గ పరిధిలోని కుక్కల గూడూరు గ్రామంలో పర్యటించారు మనాలి. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కలిసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కుక్కలగూడూరు గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం అని, నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే అండగా నిలుస్తారు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ బోధన జరుగుతుంది అని అన్నారు. ఎండలో పనిచేస్తున్న కూలీలకు మజ్జిగ, చల్లని గ్లూకోజ్ పానీయాలను ఉచితంగా పంపిణీ చేశారు మనాలి.

## ప్రజా సేవకై సిద్ధంగా రామగుండం మున్సిపల్!!

● ఎలాంటి అక్రమాలు, అవినీతి లేకుండా సేవలు
● లంచం అడిగితే అవినీతి శాఖకు ఫిర్యాదు చేయండి
● నిరీత సమయంలోనే ధ్రువీకరణ పత్రాలు అందిస్తాం
● అదనపు కలెక్టర్, కమీషనర్ జే అరుణశ్రీ






**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 15 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజా సేవకై రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ సిద్ధంగా ఉంది అని అదనపు కలెక్టర్, కమీషనర్ జే అరుణశ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అక్రమాలు, అవినీతి లేకుండా కార్పొరేషన్ పరిధిలోని సేవలు ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు. లంచం అడిగితే అవినీతి శాఖకు ఫిర్యాదు చేయండి అని (టోల్ ఫ్రీ నెంబర్ 1064, మొబైల్ నెంబర్ 9440446106) అని సూచించారు. నిరీత సమయంలోనే ధ్రువీకరణ పత్రాలు అందిస్తాం అని స్పష్టం చేశారు. ఇంకా ఏదైనా ఇతరత్రా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తనని కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

### తమ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆశీర్వాదం తీసుకున్న అభిమానులు



**కుత్బుల్లాపూర్ మే 15 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, అభిమానులు తమ జన్మదినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురువారం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఎస్.ఆర్. నాయక్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు హరిబాబు యాదవ్, ప్రముఖ న్యాయవాది అద్దంకి వెంకటాచారి కుమార్తె అద్దంకి విద్వతిలను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పలు డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క కు కృతజ్ఞతలు తెలిపిన మినీ అంగన్వాడీలు

**హైదరాబాద్, మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అప్గ్రేడ్ అయిన (మినీ) అంగన్వాడీలకు పెరిగిన వేతనాన్ని ఈ నెల నుంచి జమ చేసినందుకు రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన (మినీ) అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ మరియు కమిటీ సభ్యులు.అదే విధంగా పలు అంగన్వాడీ సమస్యల పై వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శంకరమ్మ, లక్ష్మీ,శివమ్మ,దేమంత్ పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు ఆపన్న హస్తం కాంగ్రెస్!!

● ఉద్యోగ కల్పన ధ్యేయంగా ప్రభుత్వం ఆలోచన ● 3వేల ఉద్యోగాలు లక్ష్యంగా 18న మెగా జాబ్ మేళా ● నిరాశ, నిస్పృహను వదిలి ఇంటర్వ్యూలకు హాజరవ్వండి ● ప్రజల కలలు ఒకటొకటిగా నెరవేరుతున్నాయి ● రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 15 (వార్తాప్రభ ప్రతినిధి)**నిరుద్యోగ యువతకు ఆపన్న హస్తం కాంగ్రెస్ అని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా నేపథ్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఈనెల 18వ తేదీ ఆదివారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి సంస్థ సహకారంతో నిరుద్యోగ యువతకు 3వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన ధ్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆలోచన విధానంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నిరుద్యోగ యువతకై జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరాశ, నిస్పృహను వదిలి ఇంటర్వ్యూలకు హాజరవ్వండి అని నిరుద్యోగ యువతకు సూచించారు. ప్రజల కలలు ఒకటొకటిగా నెరవేరుతున్నాయి అని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వాల్ పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ మీడియా సమావేశంలో సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, సింగరేణి అధికారులు కిరణ్ బాబు వీరారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ధీటి బాలరాజు, గట్ల రమేష్, గోపాలరావు, సన్నీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండ సీఎం సహాయనిధి.

● సీఎం సహాయనిధి మరింతగా పెంచేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తా.
● శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 15 (వార్తాప్రభ)**'శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 43 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 20,47,000/- ఇరవై లక్షల నలభై ఏడు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబాలకి అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.పీఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎం అఫ్ఆర్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు.గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసి చైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,నాయి నేనీ చంద్రకాంత్ రావు,సాంబశివరావు,మంత్రిప్రగడ సత్యనారాయణ,పోతుల రాజేందర్,ఇబ్రహీం,కావూరి అనిల్,నాగేశ్వరరావు,మోజేశ్, ఇబ్రాయిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతోనే యాదవుల ఉన్నతి.

● గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు బోయిని వెంకటేష్ యాదవ్.







**హైదరాబాద్ మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న లక్షలాది యాదవ సంఘీయు లను ఒక్క తాటిమీద తీసుకురావటమే ధ్యేయంగా గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం పనిచేస్తుందని అధ్యక్షులు బోయిని వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ సభ్యులు జాంబాబు లోని సంఘ కార్యాలయానికి రాగా జరిగిన సమావేశంలో వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ అందుకు అనుకూలంగా అసెంబ్లీ కమిటీలను, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి యాదవ సంఘీయులను సంఘటితం చేయడమే కాక కొంతమేర ఆర్థికంగా, సామాజికంగా బాగున్న యాదవ సంఘీయులను ఉన్నత విద్య, ఉన్నత ఉద్యోగాలు మరియు రాజ్యాధికారం వైపు నడిపించే ఆలోచన తో యాదవ్ భవన్ ట్రస్ట్ నాయకుల సహాయ సహకారాలతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. సంఖ్యాబలం ఉంటేనే సంఘ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. యాదవ సంఘీయుల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘ పిలుపు ఇస్తే దారులు వేరు అయ్యిన గ్రేటర్ హైదరాబాద్ లోని వివిధ యాదవ సంఘ పెద్దలు,నాయకులు, ఉద్యోగులు, యువత, మహిళా మణులు అండగా నిలవాలని వారు కోరారు. ఈ సందర్భంగా మహేశ్వరము నియోజకవర్గ పరిధి లోనియాదవ సంఘం కమిటీ ల విషయమై గ్రేటర్ నాయకులు చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు అందెల శైలేందర్ యాదవ్,గెల్లవేయిన అశోక్ యాదవ్, సల్లా ఆనంద్ యాదవ్,నేతుల ఉపేందర్ యాదవ్, సంఘం శ్రీనివాస్ యాదవ్, రొండి అరవింద్ యాదవ్,బద్దుల నరేశ్ యాదవ్,ఉడతల సాయి యాదవ్, బద్దుల సతీష్ యాదవ్, గొలుసుల మహేష్ యాదవ్, కడారి నరేశ్ యాదవ్, దామ రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రం, భీమారం మండలం రసూలపల్లి, కాచిపల్లి లలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రా లను సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని, వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. సౌకర్యాలు కల్పించడంతోపాటు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైసిమిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్లలో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భీమారం మండలం కాచిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో వెల్లపల్లి గ్రామానికి సంబంధించిన ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సును ప్రత్యేక తహశిల్దార్ కృష్ణతో కలిసి సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## మూలమలుపుపై త్వరలో నివేదిక!!

● ప్రమాదాలు తగ్గింపు దిశగా చర్యలు
● గోదావరిఖని ఏసిపి రమేష్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 15 (వార్తాప్రభ ప్రతినిధి)** మూలమలుపుపై త్వరలో నివేదిక అందజేస్తాం అని గోదావరిఖని ఏసిపి రమేష్ అన్నారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని జిఎం కార్యాలయం మూలమలుపు ప్రమాద స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరగడం వలన వాహనాలు పల్టీ పడటం, ప్రాణాలు కోల్పోవడం, గాయాల పాలు కావడం తదితర ప్రమాదాలు తగ్గింపు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీతో రామగుండం ట్రాఫిక్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజేశ్వరరావు, వన్ టౌన్ ఎస్.హెచ్.ఓ. ఇంద్రసేనారెడ్డి తదితరులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

## ఉద్యాన కళాశాలలో ఆరోగ్య కేంద్రం

: ప్రారంభించిన వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ దండ రాజిరెడ్డి



**హైదరాబాద్, మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య కేంద్రాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి ప్రారంభించారు. ఉద్యాన విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు, సేవలకు గాను డాక్టర్ రోజు విద్యార్థులకు అందుబాటులో ఉందన్నారు. ఈరోజు నుంచి విద్యార్థులకు, సిబ్బందికి ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి. .. మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆరోగ్యం కోసం కావాల్సిన సకల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వర్సిటీ సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితిలోనూ ఒత్తిడికి గురి కావద్దని అన్నారు. ప్రత్యేకించి ఉద్యాన విద్యలో పర్యావరణంతో మమేకమై పనిచేయడం వల్ల ఒత్తిడి ఉండే అవకాశాలు చాలా తక్కువ అని గుర్తు చేశారు. స్వచ్ఛమైన గాలి వాతావరణంతోనే ఆరోగ్యం ముడిపడి ఉందని తెలిపారు. ప్రతి వ్యక్తి తాను పీల్చుకుంటున్న ఆక్సిజన్ కు సమానమైన విడుదల ఆక్సిజన్ ను విడుదల చేసే మొక్కలను విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. భూతాపం పెరగకుండా ఉండేందుకు మానవ ఆరోగ్యం కాపాడుకోవడానికి మొక్కలు నాటడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు.
కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రర్ డాక్టర్ భగవాన్, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ డాక్టర్ జే. చీనా, రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్ పోతరాజు ప్రశాంత్, డాక్టర్ వీరాంజనేయులు, మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, విద్యార్థులు, ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మా భూములకు రిజిస్ట్రేషన్ చేయండి

**అధికారుల ఎదుట గ్రామస్తుల ఆందోళన**

హుస్నాబాద్ **మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హుస్నాబాద్ నియోజక వర్గంలోని అక్కన్నపేట మండలం పరిధిలోని నందారం గ్రామంలో భూ భారతి సదస్సు నిర్వహించడం జరిగింది ఈ భూభారతి రెవెన్యూ సదస్సు విచ్చేసిన వందలాదిమంది ప్రజలు అధికారులపై తిరుగుబాటు చేయడం జరిగింది నినాదాలతో నందారం గ్రామం మారుమోగింది అధికారులు వస్తున్నారు పోతున్నారు కానీ మా సమస్యలు పరిష్కరించడం లేదని మండిపడ్డారు నందారం రెవెన్యూ పరిధిలోని 932 ఎకరాల భూమి అధికారుల తప్పిదాల వల్ల సీలింగ్ భూమిగా నమోదు అయిందని గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని అగ్రహం వ్యక్తం చేశారు ఎన్నికల ముందు వచ్చిన ప్రజాప్రతినిధులు మేము అధికారంలో వస్తే మీ భూములకు రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చి మర్చిపోతున్నారని మండిపడ్డారు అధికారంలో వచ్చిన తర్వాత మా వైపు కన్నెత్తి చూడడం లేదని కన్నేరా చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలు రూపొందించుకుని ఆందోళన బాట పడతామని హెచ్చరించారు నందారం రెవిన్యూ పరిధిలో భూములకు మా తాత ముత్తాతల నుండి సాగు చేసుకుని జీవిస్తున్నామని మా భూములు రిజిస్ట్రేషన్ చేయాలని గతంలో అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోకపోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు,

# ఎడిటోరియల్

## అధికారాంతమున వైసీపీ సలహాదారులెక్కడ ?

అధికారాంతమున చూడవలే ఆ అయ్య సౌభాగ్యముల్ అని ఒక పద్యం ఉంది. అంటే పవర్ లో ఉంటే ఏమీ కనబడదు, అంతా మనవారే, అందరూ మనతోనే అన్నట్లుగా ఉంటుంది. కానీ ఒక్కసారి ఆధికారం అంతమయినపుడే చూడాలి పెద్దల సౌభాగ్యాలు అని అంటారు. ఎవరూ పలకరు. ఉలకరు. అసలు ఆ వైపు రారు. ఇంకా గట్టిగా చెప్పాలీ అంటే తప్పించుకుని తిరుగుతారు.వైసీపీలో చాలా మంది వ్యవహారాలు కూడా అలాగే ఉన్నాయి అని అంటున్నారు. జగన్ సీఎం గా ఉండగా అనేక మందికి ప్రభుత్వం తరఫున పోషించారు. వారికి ఉన్నత పదవులు ఇచ్చారు. తనకు నచ్చారు అంటే చాలు మెచ్చి మెడలో వీరతాడు వేసేవారు. ఆ విధంగా చాలా మంది అర్హులైపోయి అందలాలు ఎక్కేసారు. ఇక మరోటి చెప్పుకుంటే టోటల్ వైసీపీ జమానాలో జంబోజెట్ మాదిరిగా సలహాదారులు ఉండేవారు.దాదాపుగా వందకు తక్కువ లేకుండా ఈ పదవులు ఉండేవి. ఒక్కొక్కరికి మూడు లక్షలకు తక్కువ కాకుండా సర్కారీ భత్యాలు గౌరవాలు ప్రోటోకాల్స్ అన్నీ సమకూరేవి. ఇలా అయిదేళ్ళ పాటు అన్ని రకాలైన అధికార వైభోగాలు అనుభవించిన ఈ సలహాదారులు వైసీపీ 2024 ఎన్నికల్లో ఓటమి కాగానే గప్ చుప్ అయ్యారు అని అంటున్నారు. వారిలో చాలా మంది ఎక్కడ ఉన్నారో తెలియదుట. వారిని ఏరి కోరి వైసీపీ అధినాయకత్వం ఎంపిక చేసింది. వారి సేవలను ప్రభుత్వం ఉపయోగించుకోవాలనుకుంది. మరి ప్రభుత్వం ఎంతమేరకు వారి సేవలను ఉపయోగించుకుందో తెలియదు కానీ ఇపుడు పార్టీకి వారి సేవలు చాలా అత్యవసరం అని అంటున్నారు. పార్టీ పరిస్థితి చూస్తే ఏడాది గడుస్తున్నా ఇంకా భారీ ఓటమి నుంచి కోలుకోవడం లేదు. జనం వద్దకు ఎలా వెళ్ళాలో మార్గం తెలియడం లేదు. పార్టీ లీడర్లలో ఎలా చురుకుదనం పుట్టించాలో అర్థం కావడం లేదు. ఈ రకమైన నేపథ్యంలో హఠాత్తుగా పార్టీ పెద్దలకు సలహాదారులు మనకు చాలా మంది వెనకటిలో ఉండేవారు కదా అని గుర్తుకు వచ్చిందంట. అలా గుర్తుకు వచ్చిన వెంటనే వారికి ఫోన్లు కలపమన్నారుట.అయితే ఫోన్లు కలిపినా అటు నుంచి మాత్రం నో ఆన్సర్ అని వస్తోందిట. అంతే కాదు ఫోన్ స్విచాఫ్ అవుతోందిట. చాలా మంది అసలు అందుబాటులో లేరని చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం చూస్తే జిల్లాల వారీగా సామాజిక సమీకరణలను సైతం లెక్క వేసుకుని వివిధ రంగాలలో సలహాదారులను నియమించింది.ఇపుడు వారి అవసరం ఉందని భావించి ఆయా జిల్లాలకు కబురు చేసినా వారు అక్కడ లేరని జవాబు వస్తోందిట. సలహాదారుల అవసరం ఉంది ఇపుడు అని పార్టీ కోరుకుంటున్నా వారంతా ఏనాడో సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోయారు. చాలా ఆలస్యంగా అధినాయకత్వం మేలుకుని వారి గురించి ఫోన్ ద్వారా ఆరా తీసేసరికి అంతా ఎవరికి వారుగా సర్దుకున్నారని అంటున్నారు.నిజానికి పార్టీకి పనిచేసేవారు ఎవరో పదవుల కోసం వెంపర్లాడేవారు ఎవరో చూసుకుని మరీ వారిని పోస్టులు ఇచ్చి ఉంటే ఈ రోజున అందులో కొందరైనా ఠంచనుగా పార్టీ ఆఫీసు వద్ద కనిపించేవారు కదా అంటున్నారు. అలా కాకుండా తాము మెచ్చుమాని తెచ్చి అందలం ఎక్కించిన పుణ్యానికి ఈ రోజున వారు ఎవరూ లేకుండా పోయారని అంటున్నారు. ఈ విషయాలతో అయినా అధినాయక్త్వానికి పనిచేసే వారు ఎవరో పదవుల కోసం వగచే వారు ఎవరో తేడా తెలిస్తే చాలు అన్న మాట పార్టీ వర్గాలలో వినిపిస్తోంది.

## వివాహిత ఆత్మహత్య



**మచిలీపట్నం మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం గురువారం ఇందిరమ్మ కాలనీ కు చెందిన ఎస్ సుధారాణి (35) అనే వివాహిత తన నివాసంలో ఉదయం 7 గంటల సమీపంలోఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందింది. మృతురాలికి వివాహం జరిగి పది సంవత్సరాలు అయ్యింది. వీరి దాంపత్య జీవితానికి ఇద్దరు కుమార్తెలు. ప్రతిరోజు లాగానే బుధవారం సాయంత్రం తన భర్తకు, తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడింది. వీరి దాంపత్య జీవితంలో ఎలాంటి కలహాలు లేవని తెలిపారు కుటుంబ సభ్యులు. అయితే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని బలవత్మరణం కు పాల్పడడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. సంతోషంగా, ఆనందంగా ఉండే వివాహిత హఠాత్తు గా ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డ బలమైన కారణం ఏమై ఉంటుందో ఆ కోణంగా పోలీసులు దర్యాప్తు చేయాలి.మచిలీపట్నం పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. పోలీసులు వివాహిత ఆత్మహత్యకు గల కారణాలు విచారిస్తున్నారు. వివాహిత మృతికి గల కారణాలు ఏంటి అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## శాంతి కపోతాలు

విశ్వశాంతి సంకేతం
ముద్దులొలికే కపోతం
నివాస స్థలం ఉన్నతం
జ్ఞాపకశక్తి అద్భుతం
పక్షుల్లో మేలు జాతి
వార్తాహరులు ఆనాడు
పవిత్ర ప్రేమ చిహ్నం
అవే కదా! చూడు చూడు
మారుపేరు పావురం
జీవన విధం అబ్బురం
కలసిమెలసి ఉంటాయి
గుంపుగా విహరిస్తాయి
వైద్యంలో వినియోగం
మేలుచేయు పావురాలు
పందెంలో ఉపయోగం
మేటియైన పావురాలు
గుడులు, గోపురాలపై
ఉండునోయి!కపోతాలు




ఉన్నత స్థలాల్లో అవి
చేయునోయి! కాపురాలు
నాడు తెచ్చె సందేశాలు
ప్రేమికులకు కపోతాలు
ఎంత దూరం వెళ్లినా
చేరుకొనును నివాసాలు

**గద్వాల సోమన్న**
,సెల్:9866414580

# మంత్రి కొల్లు రవీంద్ర కు వినతి పత్రం ఇచ్చిన కృష్ణా జిల్లా సి హెచ్ ఓ లు



**మచిలీపట్నం మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం విలేజ్ క్లినికల్ ఆఫీసర్ లు, సిహెచ్ ఓలు గురువారం గనులు, భూగర్భ , ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను తన నివాసంలో కలిశారు. తమ డిమాండ్లను త్వరత గతిన పరిష్కరించాలని, తాము చేసే పోరాటాన్నిప్రభుత్వం వద్దకు తీసుకెళ్లాలని మంత్రి కొల్లు రవీంద్ర కు వినతిపత్రం అందించారు. సిహెచ్ఓ ల డిమాండ్లకు మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారని తెలిపారు.విలేజ్ క్లినిక్ ఆఫీసర్లు సిహెచ్ఓల సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని రోజులకు సమ్మె చేస్తున్నారు. సిహెచ్ఓ ల సమ్మె 18 వ రోజు చేరింది. ఏప్రిల్ 14వ తేదీ నుంచి సిహెచ్ఓ లు సమ్మెను కొనసాగిస్తున్నారు. అదే నెల 24 నుండి సమ్మెను సిహెచ్ఓ లు విధులకు హాజరు కాకుండా విడతలవారీగా మచిలీపట్నం ధర్నా చౌక్ లో కృష్ణా జిల్లా సిహెచ్ఓ లు సమ్మెను కొనసాగిస్తున్నారు. సిహెచ్ఓ ల హక్కుల పరిష్కారం కోసం రోజుకో వినూత్న రీతిలో సమ్మె చేస్తున్న సిహెచ్ఓ, మంత్రి కొల్లు ను కలిసి వినతి పత్రం అందించారు. వినతిపత్రం తీసుకున్న మంత్రి కొల్లు సమస్యలను పరిష్కరిస్తామని, సదరు విషయాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ కృష్ణా జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం, న్యాయ మిత్ర లను వెంటనే అమలు చేయాలి

- బిబిఎ, కృష్ణా జిల్లా బార్ ఫెడరేషన్ అధ్యక్షులు బాషా
- కార్యదర్శి రంగారావులు డిమాండ్




**విజయవాడ, మే 15 (వార్తా ప్రభ ప్రతినిధి) :** నగరంలోని బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ ఛాంబర్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కృష్ణా జిల్లా బార్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎ.కె. బాషా అధ్యక్షతన గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బార్ అధ్యక్షులు శ్రీ బాషా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన బెజవాడ బార్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు ఈ నెల 12వ తేదిన గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్‌గారిని మర్యాద పూర్వకంగా కలిసి "న్యాయవాదుల రక్షణ చట్టం", "లా నేస్తం" ల అమలు గురించి వినతి పత్రం అందించామని దీనిపై గవర్నర్‌గారు సానుకూలంగా స్పందించి, మా వినతిని ప్రభుత్వానికి వెంటనే పంపించారని, త్వరగా అమలు జరిగేలా చూస్తామని చెప్పారన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం అన్ని రాష్ట్రాలలో అమలు జరుగుతోందని, మన రాష్ట్రంలో ఇంకా అమలు జరగడం లేదన్నారు. 2019లో జూనియర్ న్యాయవాదులు వారి వృత్తిలో స్థిరపడేందుకు గాను లా నేస్తం ద్వారా స్టైఫండ్‌ను రూ. 5 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం జీవో ఇచ్చిందని. ఆ పథకాన్ని కొన్ని నెలలు ఇచ్చారని తరువాత ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టారని ఆయన తెలిపారు. బార్ అసోసియేషన్ వినతిని గవర్నర్ నజీర్ గారు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిన వెంటనే ప్రభుత్వం తక్షణం స్పందించి జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ కింద ఇచ్చే రూ. 5వేల "లా నేస్తం" పథకాన్ని "న్యాయ మిత్ర" పథకంగా మారుస్తూ ఈ నెల 15న జీవో విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వానికి బార్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా న్యాయవాదుల రక్షణ చట్టంతోపాటు న్యాయ మిత్ర పథకాన్ని కూడా త్వరగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి, రాష్ట్ర న్యాయ శాఖా మంత్రిని పత్రికా ముఖంగా కోరారు. అదేవిధంగా జూనియర్ న్యాయవాదులకు రావలసిన స్టైఫండ్‌ను వెంటనే విడుదల చేసి వారి బ్యాంక్ ఖాతాలో వేసి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె.వి. రంగారావు మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు వృత్తిలో స్థిరపడేందుకు ఇచ్చే స్టైఫండ్ రూ. 5వేలును రూ. 10వేలుగా ఇస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో చెప్పిందని, కాని 'నాయ మిత్ర' పథకం జీవోలో రూ. 5 వేలు అని తెలిపారని, వారు చెప్పినట్లుగా రూ. 10వేలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బార్ ఉపాధ్యక్షులు పిళ్ళా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ జి. వరాహ లక్ష్మీ, మహిళా సెక్రటరీ కె. అనూరాధలు పాల్గొన్నారు.

# బుడమేరు గట్టు రక్షణగోడ కాంక్రీట్ పనులు ప్రారంభం

**ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం మే 15(వార్తా ప్రభ ప్రతినిధి):** బుడమేరు గట్టు పరిరక్షణకు శాశ్వత ప్రాతిపదికన రక్షణగోడ నిర్మాణానికి చేపట్టనున్న కాంక్రీట్ పనులను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం ఉదయం ప్రారంభించారు. రూ.28 కోట్ల అంచనా వ్యయంతో దీన్ని నిర్మించనున్నారు. కొండపల్లిలోని శాంతినగర్ వద్ద బీడీసీ (బుడమేరు డైవర్షన్ ఛానెల్)కి గత ఏడాది అకాల వర్షాల ధాటికి మూడు చోట్ల భారీ గండ్లు పడిన విషయం తెలిసిందే. దీని కారణంగా విజయవాడ నగరాన్ని వరద నీరు ముంచెత్తింది. అప్పట్లో ఈ భారీ గండ్లును అత్యవసరంగా యుద్ధప్రాతిపదికన పూడ్చివేసి విజయవాడకు వరదముంపును నివారించారు.కానీ భవిష్యత్తులో కూడా బుడమేరు వరద నుండి విజయవాడ నగరానికి శాశ్వత ప్రాతిపదికన ముంపును నివారించేందుకు తాజాగా చర్యలు చేపట్టారు. గతంలో పడిన ఈ మూడు గండ్లను కలుపుతూ రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నారు. దీని కాంక్రీటు పనులను భూమిపూజ చేసి ప్రారంభించిన అనంతరం శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ మొదలయ్యేలోగా, జూన్ 10వ తేదీలోగా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గార్బేజ్ వల్లరబుల్ పాయింట్స్ పై శ్రద్ధ వహించండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గార్బేజ్ వల్లరబుల్ పాయింట్స్ పై శ్రద్ధ వహించండని విజయవాడ నగరపాలకు సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్ నందు ప్రజారోగ్య విభాగం అధికారులు, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సెక్రెటరీల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శానిటేషన్ సెక్రటరీ లందరూ కచ్చితంగా ఫీల్డ్ విజిట్ చేసి వర్కర్ల హాజరును చూసుకోవాలని మూడు నెలల కంటే ఎక్కువగా హాజరుకాని వర్కర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు వారి సచివాలయం పరిధిలో గల సెక్రటరీ ప్రతి వీధిలో తిరిగి పారిశుద్ధ నిర్వహణ సక్రమంగా జరిగేటట్టు చూసుకోవాలని ఎక్కడ గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ఉన్నాయో అక్కడ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతి రోజు సైడ్ డ్రైన్లు పరిశుభ్రపరిచేటట్టు చూసుకోవాలని, పట్టణ ప్రణాళిక, అమ్నిటీస్ సెక్రెటరీలతో సమన్వయం పరుస్తూ సచివాలయం పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలోని కాలువలో ఎటువంటి వ్యర్థాలు వేయకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటే చర్యలు తీసుకోవాలని ప్రతి రోజు నిత్యం డోర్ టు డోర్ వ్యర్థాలను సేకరిస్తూ ఇంటి వద్దనే వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియను ప్రజలకు అలవాటు చేయాలని అన్నారు. ప్రజారోగ్యం సిబ్బంది ప్రజలకు వారి ఆరోగ్యం పట్ల అవసరమైన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఫ్రైడే- డ్రై డే ఇలాంటి పూర్తిస్థాయిలో నిర్వహించాలని, వ్యర్థాలను వేరు చేసే ప్రక్రియను వివరించాలని, వ్యర్థాల వివిధ రకాలైన తడి చెత్త, పొడి చెత్త, ఈ వేస్ట్ పై పూర్తిస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో బల్క్ వేస్ట్ జనరేటర్స్ అయినా ఫంక్షన్ హాల్స్, హోటల్లు, రెస్టారెంట్లు వద్ద ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ అన్నపూర్ణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజీస్ట్ సూర్యకుమార్, సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.



# రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు ఎంపీ పురందేశ్వరిని కలిసిన కోటప్రోలు కృష్ణ

**ముదినేపల్లి మే 15 (వార్త ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి పార్టీ, రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పూరందేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసి ఏలూరు జిల్లా మరియు కైకలూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు గురించి, అదేవిధంగా భారతీయ జనతా పార్టీ పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గం మరియు జిల్లాలో జరుగుతున్న విధానాలను వివరించారు. తరువాత పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి ని సాలువాతో సత్కరించిన ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి వి అనిత,కుటుంభ సభ్యులు





**విజయవాడ పశ్చిమ మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై గురువారం ఉదయం శ్రీ కనక దుర్గమ్మ వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి శ్రీమతి వి. అనిత, కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఇంద్రకీలాద్రికి విచ్చేసిన వీరిని ఆలయకార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం,చిత్రపటం ప్రసాదములను అందించారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరిని పరామర్శించిన జనసేన 47 వ డివిజన్ అధ్యక్షులు వేంపలి గౌరీ శంకర్,





**విజయవాడ పశ్చిమ మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి ను గురువారం జనసేన 47 వ డివిజన్ అధ్యక్షులు వేంపలి గౌరీ శంకర్ అలాగే సినీ ప్రముఖులు డాక్టర్ ఎం.ఎస్ చౌదరి డైరెక్టర్ పి సుబ్రహ్మణ్యం (సుబ్బు )కలిసి పరామర్శించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఇటీవల గాయపడగా కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి, యోగ క్షేమాలను వారు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## సందిరెడ్డి జగదీష్ కు వివాహ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి మే 15 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు సంది రెడ్డి శంకర్ శ్రీమతి పద్మ దంపతుల కుమారుడు చిరంజీవి జగదీష్, మడికొండ కాజీపేట వాస్తవ్యులు శ్రీ వెలుదండి వీరాస్వామి శ్రీమతి శోభారాణి దంపతుల కుమార్తె మేఘనల వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని చిరంజీవి జగదీష్ కు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టమనాయుని పల్లె టిడిపి నాయకులు రాయవరపు మాల్యాద్రి చౌదరి, మాజీ ఎంపీటీసీ ఝాన్సీ, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, పచ్చావా బాబు, తెలజాల ప్రసాద్ యాదవ్, ఉప్పుగండ్ల లింకన్, నర్ర మారెళ్ళ టిడిపి నాయకులు బిల్డర్ గుంటుపల్లి నాగేశ్వరరావు, గోగినేని వెంకటేశ్వర్లు, మేడసాని వెంకటేశ్వర్లు (సర్పంచ్), మహంకాళి ప్రకాష్ రావు, మహంకాళి మల్లికార్జున,బింగి నారాయణ, దుగ్గినేని వెంకట నరసయ్య, పెనుబాకుల ప్రసాద్ ,సంధి రెడ్డి వారి కుటుంబ సభ్యులు, మేడసాని వారి కుటుంబ సభ్యులు, రాయవరపు వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని చిరంజీవి జగదీష్ ను అక్షంతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## తీర గ్రామాలకు ఉచిత త్రాగునీరు సరఫరా



**కోడూరు,మే15( వార్త ప్రభ) :** తీర గ్రామాల కు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యం లో ఉచిత త్రాగునీరు సరఫరా చేశారు. గురువారం కోడూరు మండలం మందపాకల శివారు చింతకోళ్ళ, పాదాలవారిపాలెం గ్రామాల ప్రజలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా చేశారు. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

# శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో అష్టబధన, మహాసంప్రోక్షణ, కుంభాభిషేక వేడుకలు ప్రారంభం







**విజయవాడ పశ్చిమ మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్‌టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలంలోని నున్నలో సుమారు 600 సంవత్సరాల క్రితం నూజివీడు జమిందారీ కుటుంబం ప్రతిష్టించిన శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో అష్టబంధన, మహా సంప్రోక్షణ, కుంభాభిషేక వేడుకలు అత్యంత వైభవోపేతంగా గురువారం ప్రారంభమయ్యాయి. వేణుగోపాలస్వామి ఆలయ ప్రధానార్చకులు రొంపిచర్ల అప్పలాచార్యులు (గోపాలం), రొంపిచర్ల శేషాచార్యుల పర్యవేక్షణలో అర్చకస్వామి రొంపిచర్ల దత్తకుమార్ ఆధ్వర్యంలో అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఐదు రోజులపాటు నిర్వహించే కుంభాభిషేక వేడుకలను పురస్కరించుకుని దత్తకుమార్ ఆధ్వర్యంలోని రుత్వికుల బృందం విఖనస మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు, భక్తులు గ్రామ పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు కోలాటం, నృత్య కీర్తనలు, మంగళవాయిద్యా మధ్య శోభాయాత్ర అత్యంత శోభాయమానంగా సాగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాల ఎదుట విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, పంచగవ్యప్రాసన, ఆచార్యాది రుత్విక గ్వరణము, వాస్తుపూజ, వాస్తు హెూమము, అకల్మష హెూమము, నీరాజనము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సాయంత్రం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, అజస్రదీపారాధన, రక్షాబంధనము, మృత్యంగ్రహణ అంకురార్పణ, అగ్ని మథనం, అగ్ని ప్రణయనం, ప్రధాన కుంభస్థాపన, ఉక్త హెూమము వంటి పూజలు జరిగాయి. శ్రీ వేణుగోపాలస్వామి కుంభాభిషేక కార్యక్రమాలలో భాగంగా తొలి రోజున పలు జంటలు పీటలపై కూర్చున్నాయి. ఈ కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ సీనియర్ మేనేజర్ కె నాగ మోహనరావు, జ్యోతిష్య పండిట్ డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా బీసీ విద్యార్థుల విజయ భేరి

***బీసీ విద్యార్థుల ఉత్తమ ప్రతిభకు గుర్తింపే ఈ సన్మానాలు***

***జూన్ 15 న తల్లికి వందనం ద్వారా రూ. 15,000 అందజేత***

***జూన్ నుంచి అన్ని హాస్టల్స్ లో సన్న బియ్యంతో భోజనం***

***200 మందికి సర్టిఫికెట్స్, మెమొంటోలు, 22 మందికి నగదు పురస్కారాలు***

***ఎస్. సవిత, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి***




**విజయవాడ, మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో బీసీ విద్యార్థుల విద్య కోసం బలమైన పునాదులు వేయటం వల్లే నేటి పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత తెలిపారు. తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం ఏర్పాటు చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన బీసీ హాస్టల్స్, మహాత్మా జ్యోతీబా పూలే గురుకులాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన బీసీ సంక్షేమ, మహాత్మ జ్యోతీబా పూలే గురుకులాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించటం గర్వించదగ్గ విషయన్నారు. విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు మంచి ఫలితాలు రావలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అన్నారు. అందుకు అనుగుణంగా టీచర్లు, విద్యార్థులు కష్టపడి ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు భావితరాల భవిష్యత్ కోసం పటిష్టమైన విద్యా వ్యవస్థ కోసం పునాదులు వేస్తున్నారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణా పనులను శరవేగంగా జరుగుతున్నాయన్నారు. తల్లికి వందనం క్రింద ప్రతి ఇంట్లో చదువుకునే ఆడబిడ్డకు జూన్ 15 న రూ. 15,000 అందిస్తామని, ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు. బీసీ సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు, తదితర మౌలిక ఏర్పాట్లు చేసామన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ హాస్టల్స్, మహాత్మా జ్యోతీబా పూలే గురుకులాల్లో టాయిలెట్స్ నిర్మాణాలు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ ఏడాది పది, ఇంటర్ ఫలితాల్లో బీసీ గురుకులాలు, హాస్టల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అభినందనలన్నారు. బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 109 గురుకులాల్లో 108 గురుకులాలు మా ప్రభుత్వ హయాంలో వచ్చినవేనన్నారు. ఆనాడు స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బీసీలను విద్యా పరంగా ప్రోత్సహిస్తే అదే స్ఫూర్తిని ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మరిన్ని బీసీ గురుకులాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం బీసీ గురుకులాలు, హాస్టళ్లను మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. వెనుకబడిన తరగతుల పిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్ని హాస్టల్స్ లో ఏపీఎఫ్ఆర్ఎస్ ద్వారా విధ్యార్థుల హాజరు తీసుకుని భోజనం అందిస్తున్నామన్నారు. బీసీ యువతకు సివిల్ సర్వీసులో శిక్షణతోపాటు, మెగా డీఎస్సీకి శిక్షణను అందిస్తున్నామన్నారు. విదేశీ విద్యా కూడా అందిస్తామన్నారు. ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా మహాత్మ జ్యోతిబా పూలే గురుకులాల్లో చదివామనే చెప్పుకునేందుకు గర్వంగా ఉండాలని, ఎంజేపీ గురుకులాల్లో చదివానని అందరూ గర్వంగా చెప్పుకునేలా విద్యాలయాలను తీర్చి దిద్దుతున్నామన్నారు. పిల్లలకు ఇష్టమైన రంగంలో తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ ను అవసరం మేరకే వినియోగించాలని ఎక్కువగా వినియోగించవద్దని.. ఆ సమయాన్ని విద్యపై కేటాయించి జీవితంలో ఉన్నత విద్యావంతులుగా ఎదిగేందుకు వినియోగించుకోవాలన్నారు. పాఠశాలలు తెరిచిన వెంటనే రాష్ట్రంలో అన్ని బీసీ సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. విద్యా దానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ త్యాగాలను మనందరం గుర్తుంచుకోవాలన్నారు. ముందుగా జ్యోతిబా పూలే, దేశ రక్షణకు ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ ల చిత్ర పటాలకు మంత్రి పూల మాలలు అర్పించారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యన్నారాయణ మాట్లాడుతూ ఏ విద్యార్థి అయినా నిరంతరం శ్రమిస్తేనే ఉన్నతంగా తన జీవితంలో స్థిరపడతారన్నారు. జీవితంలో తపనతోపాటు ఏదైనా సాధించాలనే లక్ష్యం ఉండాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగల్గుతారన్నారు.

## కొండపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు గ్రీన్ సిగ్నల్

- త్వరలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక
- నాలుగేళ్ల నిరీక్షణకు తెర






**ఇబ్రహీంపట్నం,మే 15(వార్తా ప్రభ ప్రతినిధి):**నాలుగేళ్ల నిరీక్షణకు తెర పడే రోజు వచ్చింది.ఎంతకాలం నుండో ఎదురుచూస్తున్న కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికకు గ్రీన్ సిగ్నల్ లభించింది. కోర్టు నుండి సీల్డ్ కవర్ వచ్చినట్లు అధికార వర్గాల నుండి సమాచారం.స్టేట్ ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తుంది. వీలైనంత త్వరలో చైర్మెన్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ పూర్తి మెజార్టీ తో చైర్మన్ పీఠాన్ని దక్కించుకునే అవకాశం కనిపిస్తుంది. చైర్మెన్ గా ప్రతికూల పరిస్థితుల్లో ఎదురోడ్డీ నిలిచిన చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు ఎన్నికయే అవకాశం కనిపిస్తుంది. గ్రూపు తగాదాలు పక్కనపెట్టి పార్టీకి విధేయులుగా ఏకగ్రీవంగా చైర్మన్ ఎన్నిక జరుగుతుందా..? లేక చైర్మన్ ఎన్నికకు అధికార పార్టీలో పోటీ ఉందా అని ఇప్పుడు చర్చ నడుస్తుంది. వైసిపి నామమాత్రంగా పోటీలో ఉన్న మెజార్టీ లేకపోవడంతో ఆశలు కలగానే మిగిలిపోయాయి. చైర్మన్ ఎన్నిక జరిగితే కొండపల్లి మున్సిపాలిటీ పాలన గాడిలో పడే అవకాశం ఉంది.

## ఆర్థిక నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా వుండండి

**కొత్తపేట సి ఐ కొండలరావు పిలుపు**





**విజయవాడ పశ్చిమ మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆర్థిక నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట సి ఐ కొండలరావు పిలుపునిచ్చారు. కొత్త చట్టాలు వాటిపై అవగాహన కల్పించ డానికి గురువారం రాత్రి పోతిన చిన్నా నగర్ లో విఘ్నేష్ హైట్స్ అపార్ట్మెంట్ సెల్లారు లో కొత్త చట్టాలు, సైబర్ నేరాలు ,తదితరులు అంశాలపై అవగాహన కల్పించారు. ఆన్ లైన్ మోసగాళ్ల బారిన పడకుండా తప్పించుకొనే జాగ్రత్తలు గురుంచి క్షుణ్ణంగా వివరించారు. అలాగే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ని ఏ ఏ సందర్భాల్లో ఎలా ఉపయోగించాలో సి ఐ అవగాహన కల్పించారు. అన్ని వేళల్లో తాము అందరికీ అందుబాటులో ఉంటామని, శాంతి భద్రతల సంరక్షణ కోసం ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని సి ఐ కొండలరావు కోరారు. సాయి అమరావతి హైట్స్,విఘ్నేష్ హాట్స్,అస్త్ర అపార్ట్మెంట్ వాసులు వందలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తపేట ఎస్ ఐ హరి ప్రసాద్, ప్రముఖ న్యాయవాది,ఏ ఓ ఎస్ ఆర్ పి అధ్యక్షుడు, ఎమ్ వి వి ఆర్ సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిమినల్ మేజర్ చట్టాలు ఐ పి సి అనే చట్టం బి ఎన్ ఎస్ భారతీయ న్యాయ సంహిత 2023 ,సి ఆర్ పి సి అనే చట్టం బి ఎన్ ఎస్ ఎస్ గా అలాగే ఇండియన్ ఏవిడెన్స్ యాక్ట భారతీయ సాక్ష్య అధినీయం 20 23 గా మారాయి. ఈ చట్టాలు గత ఏడాది జులై 1 తేదీనుండి అమల్లోకి వచ్చాయని వివరించారు. ఈ మారిన చట్టాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని సత్యనారాయణ అన్నారు. మూడు అపార్ట్మెంట్స్ ప్రతినిధులు విమల, వై వి రమణ, వి సూర్య ప్రకాశరావు, ఏ ఓ ఎస్ ఆర్ పి కార్యదర్శి వంకాయల శ్రీనివాసరావు, ఏ ఓ ఎస్ ఆర్ పి ఉపాధ్యక్షుడు పరుచూరి యోగనంద్, తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ కు పూర్తి స్థాయి సౌకర్యాలు

**తిరుపతి, మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతి స్విమ్స్‌లో వైద్య సేవలను మరింత ఉన్నతంగా అందించేందుకు టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో చర్యలు చేపట్టారు. బుధవారం జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో, మాజీ టిటిడి ఈవో ఐవి సుబ్బరావు అధ్యక్షతన ఏర్పాటైన ఎక్స్‌పర్ట్ కమిటీ సమర్పించిన నివేదికపై చర్చించారు. ఈ నివేదికలో మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ పనులు, నిధుల సేకరణ, వైద్య నిపుణుల సేవలు వంటి అంశాలపై సిఫార్సులు ఉన్నాయి. ఈ నివేదికను టిటిడి బోర్డులో చర్చించి, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని చైర్మెన్ తెలిపారు.శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్), తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నడిచే ప్రతిష్ఠాత్మక వైద్య సంస్థ. స్విమ్స్ ఆస్పత్రి ద్వారా ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. 2021లో స్విమ్స్ ఆస్పత్రిని టీటీడీ తన నియంత్రణలోకి తీసుకుంది. మరోవైపు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బుధవారం స్విమ్స్ సమావేశ మందిరంలో జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీటీడీ చైర్మన్ స్విమ్స్ ఆస్పత్రిలో మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఇందుకోసం మాజీ టీటీడీ ఈవో ఐవీ సుబ్బారావు నేతృత్వంలో నిపుణుల కమిటీ వేశామని.. ఈ నిపుణుల కమిటీ అధ్యయనం చేసి నివేదిక సమర్పించిందని బీఆర్ నాయుడు తెలిపారు.నిపుణుల కమిటీ అందించిన నివేదిక ఆధారంగా స్విమ్స్ ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ పనులు చేపట్టనున్నట్లు టీటీడీ చైర్మన్ వెల్లడించారు. మరింత ఉన్నతంగా వైద్య సేవలు అందించేందుకు వైద్య నిపుణుల సేవలు, నిధుల సేకరణ అంశాల గురించి కూడా నిపుణుల కమిటీ పలు సూచనలు చేసిందని.. ఈ నివేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని వివరించారు. మరోవైపు స్విమ్స్ ఆసుపత్రికి టీటీడీ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. ఏటా టీటీడీ నుంచి స్విమ్స్ ఆస్పత్రికి రూ. 60 కోట్ల గ్రాంట్ అందించటంతో పాటుగా.. ఎంప్లాయిస్ హెల్క్ స్కీం, ప్రాణదాన ట్రస్ట్ , వివిధ రకాల ట్రస్టుల ద్వారా రూ. 100 కోట్లకుపైగా మద్దతుగా అందిస్తున్నామని వివరించారు.స్విమ్స్ ఆస్పత్రిలో ఏడాదికి 18,000 సర్జరీలు జరుగుతుంటాయని.. 4.50 లక్షల మందికి పైగా ఔట్ పేషంట్లు, 47 వేలమంది ఇన్‌పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని టీటీడీ ఈవో శ్యామలరావు వివరించారు. స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో పేదలే అత్యధికంగా ఉన్నారని.. భవిష్యత్ తరాలకు సరిపడేలా ప్లాన్ ప్రకారం స్విమ్స్ ఆస్పత్రిలో నూతన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అంకాలజీ , చిన్న పిల్లల ఆరోగ్యం కోసం నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు.మరోవైపు స్విమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో నిర్మితమవుతున్న క్యాన్సర్ భవనాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అంతకుముందు పరిశీలించారు. 391 పడకల సామర్థ్యంతో ఈ క్యాన్సర్ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో 5 ఆపరేషన్ థియేటర్లు ఉండనున్నాయి. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న పలువురు రోగులతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ముచ్చటించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు

## 24 లక్షలతో ఎస్.డబ్ల్యు.పి.సి. షెడ్ వరకు సి.సి. రోడ్డు నిర్మాణం



**కోడూరు, మే 15( వార్త ప్రభ) :**కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని 9వవార్డ్ నుంచి ఎస్ డబ్ల్యూ పి సి షేడ్ వద్దకు 24 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు తెలిపారు. గురువారం సి సి రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోడూరు మండలంలో గత కొద్ది రోజుల క్రితం పర్యటించగా వారి దృష్టికి రోడ్డు సమస్యను గ్రామ సర్పంచ్ వెన్నా పైని తీసుకు వెళ్ళగా వెంటనే కలెక్టర్ స్పందించి రోడ్డు నిర్మాణానికి ఎన్ ఆర్ జి ఎస్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

## జంపాలకు ఎమ్మెల్యే వసంత జన్మదిన శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం మే 15(వార్తా ప్రభ ప్రతినిధి):**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, సీనియర్ నేత జంపాల సీతారామయ్య కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్.శాలువా కప్పి శు భాకాంక్షలు తెలిపారు.ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కైకలూరు మే 15 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు,కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు,బోడావుల ఆంటోనీ ఆహ్వానం మేరకు ఈరోజు మధ్యాహ్నం కైకలూరు మండలం వేమరప్పాడు లో వారి స్వగృహము నందు జరిగిన వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాము, పంజా రామారావు,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చవల రజినికాంత్,జాజుల రాజు, సమయం రామాంజనేయులు(అంజి), కన్నా రమేష్,కరేటి రాంబాబు,పంజా నాగు,బోడావుల మల్లి,బోయిన రమేష్,నున్న రాజు,బోడావుల సాయికిరణ్,నున్న నాగరాజు,గెడ్డం కొండా,బోడావుల నాగరాజు తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

## సీబీఎస్సీ 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జివికె చిన్మయ విద్యార్థుల విజయకేతనం

**నెల్లూరు మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇందుకూరుపేట, కొత్తూరు జివికె చిన్మయ విద్యాలయ10వ తరగతి పరీక్ష ఫలితాలలో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు . అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు బి కార్తీక లక్షయ 478/500 (95.6 %) ప్రథమ స్థానములో నిలిచింది.జి పూర్వి కాక్షయ 461/500 (92.2%) ద్వితీయ స్థానములో నిలిచింది.ఆర్ రోషిని 456/500 (91.2%)మరియు బి వెంకట హేమసంయుక్త 456/500 (91.2%) తృతీయ స్థానములో నిలిచారు.ఈ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జివికె చిన్మయ విద్యాలయ కరస్పాండెంట్ బద్దెపూడి హరిత, ప్రిన్సిపాల్ బసివి రెడ్డి, బ్రహ్మచారి హరీష్ చైతన్య, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## ఆదూరుపల్లి ఎస్టీ కాలనీలో అగ్ని ప్రమాదం



**చేజర్ల మే 15 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లి ఎస్టీ కాలనీలో గురువారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.ఈ ఘటనలో నాలుగు పూరిళ్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ప్రమాద సమయంలో కరెంట్ తీగలు తగలబడి నేలపై పడటంతో ఎలాంటి విద్యుత్ ప్రమాదం సంభవించకుండా అదృష్టవశాత్తూ ప్రాణనష్టం తప్పింది.ఇళ్లలో ఉన్న ఫర్నిచర్ గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి.స్థానికులు వెంటనే స్పందించి మంటలు అదుపు చేసినా అప్పటికే భారీ నష్టం సంభవించింది.

# 50 వసంతాల అరుణోదయ స్ఫూర్తి సభ విజయవంతం

**● సభకుల్ని ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు ● అరుణోదయ 50 వసంతాల ఆడియో సిడి ఆవిష్కరణ. ● ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జిల్లాల నుండి విచ్చేసిన ఉద్యమకారులు.**









**హైదరాబాద్ మే 14 (వార్తాప్రభ)** : అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఏసీఎఫ్)1974 మే,12 న ఏర్పడి నేటికీ 50 వసంతాలు పరిపూర్తి చేసుకున్న సందర్భంగా 2025 మే, 12 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన స్ఫూర్తి సభ విజయవంతమైంది. ఇటీవల కాలంలో అకాల మరణం పొందిన సాహిత్య వేత్త, పరిశోధకుడు అరుణోదయ మిత్రుడైన కామ్రేడ్ (ముత్యం స్మారక హాల్, ఎస్వీకే) లో జరిగిన సభకు ముందు సుందరయ్య పార్క్ నుండి వి ఎస్ టి హాల్ వరకు వందలాది మందితో కళా ప్రదర్శన సాగింది. అరుణోదయ జెండాలు ధరించిన కళాకారులు ఎర్ర చీరలతో, దోతులుకట్టి, గొంగళ్లను భుజాన వేసుకొని చేతిలో జెండాలు పట్టుకొని, నృత్యాలు చేస్తూ, సాంప్రదాయ కళాకారులు వెంటరాగా అత్యంత ఉత్సాహంగా సాగింది. అనంతరం ఖమ్మం జిల్లాకు చెందిన అరుణోదయ సీనియర్ కళాకారుడు, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ రాములు అరుణోదయ జెండాను ఎగరవేశాడు. అమరుల స్తూపం చుట్టూ బారులు తీరిన కళాకారులు ఎర్రజెండాకు, అమరవీరులకు లాల్ సలాములు చెబుతూ విప్లవ గీతాలు ఆలపించారు. తమ్మారెడ్డి భరద్వాజ, దివి కుమార్, ఏకే ప్రభాకర్, ఎనిశెట్టి శంకర్, కొల్లాపురం విమల, భుజంగరావు, ప్రొఫెసర్ లక్ష్మి, అంబిక,అనిత,మల్సూర్,రాకేష్, జీవన్ కుమార్,కట్టా భగవంత రెడ్డి, విరసం వరలక్ష్మి, పవన్, సంతోష్, దప్పు భాస్కర్ లు తదితరులు వేదికపై నుండి సభకు అభివాదం చేశారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఏ సి ఎఫ్) రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షురాలు కామ్రేడ్ విమలక్క సభకు సభాధ్యక్షురాలుగా వవహరించడం జరిగింది. అరుణోదయ, పి డి ఎస్ యు, పి ఓ డబ్ల్యు మూడు విప్లవ ప్రజాసంఘాలకు 50 ఏళ్లు నిండిన సందర్భంగా అరుణోదయ ఆడియో, వీడియో పాటను రూపొందించగా కామ్రేడ్ అంబిక పాటను ఆవిష్కరించడం జరిగింది. అరుణోదయకు 50 ఏళ్లు నిండిన సందర్భంగా సావనీర్ పుస్తకాన్ని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ముద్రించగా అట్టి పుస్తకాన్ని ఎనిశెట్టి శంకర్ ఆవిష్కరించడం జరిగింది. తమ్మారెడ్డి భరద్వాజ (సినీ దర్శక, నిర్మాత) మాట్లాడుతూ... 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అరుణోదయకు ముందుగా అభినందనలు తెలిపారు. అరుణోదయ తన ఆశయసాధనలో మరింత శక్తిని పొందుకొని ముందుకు కదిలి సాగాలన్నారు. దివి కుమార్ (జన సాహితి అధ్యక్షులు) మాట్లాడుతూ... నక్సల్బరి ఉద్యమం నుండి శ్రీకాకుళం, గోదావరిలోయ ఉద్యమాల ప్రేరణతో అరుణోదయ సంస్థ 1974 లో ఆవిర్భవించడం జరిగిందన్నారు. సాంస్కృతిక రంగంలో జీవితకాలం కృషి చేసిన వారు ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ తరాలు ముందుకు సాగాలన్నారు. 50 ఏళ్ల సాంస్కృతిక ఉద్యమం అనేక అనుభవాలనుంచిందన్నారు. ఫాసిజంపై పోరాడాల్సినటువంటి అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో అందరం కలిసి ముందుకు సాగాలన్నారు. జీవన్ కుమార్ (మానవ హక్కుల వేదిక) మాట్లాడుతూ.. పాట ప్రజలది, కష్టజీవులదన్నారు. అరుణోదయ పాటను ప్రజల నుండి సేకరించిందన్నారు. అందులో రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలను చొప్పించి మళ్లీ ప్రజల దగ్గరకు పాట రూపంలో అరుణోదయ తీసుకెళ్లిందన్నారు. పాట సమాజాన్ని చాలా ప్రభావితం చేసిందన్నారు. రైతుల గురించి, స్త్రీల గురించి, పీడిత ప్రజల గురించి అనేక పాటలను అరుణోదయ ముందుకు తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా కొనియాడారు. అరుణోదయ తన కృషి ఇంకా ముందుకు కొనసాగించాల్సి ఉందని అన్నారు. తామందరూ కలిసి సంస్థకు అండగా ఉండాలని, పాటను ప్రజల దగ్గరికి తీసుకెళ్లడానికి పరిశోధనలు జరగాలని అన్నారు. ప్రొఫెసర్ కొండా నాగేశ్వరావు మాట్లాడుతూ...50 ఏళ్ల కాలంలో అరుణోదయ ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు. ఈ క్రమంలో అనేక అడ్డంకులు,నిర్బంధాలను ఎదుర్కొన్నదన్నారు. ప్రజా ఉద్యమాలలో అరుణోదయ ఉందని. అరుణోదయ తన మాటను, పాటను ప్రజలకు అంకితం చేసిందన్నారు. అరుణోదయ ప్రజా సాంస్కృతి ఉద్యమాన్ని తన భుజాలపై మోసి ఉపా కేసులను ఎదుర్కొందన్నారు. పాలకులు కగార్ పేరు మీద ప్రజల పైన యుద్ధం చేయడం సరైనది కాదన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన పోరాటాలు, బహుజన బతుకమ్మ బతుకమ్మ లాంటి ఎన్నో కార్యక్రమాలను అరుణోదయ ముందుకు తీసుకొని వెళ్ళింది అన్నారు. పాట ద్వారానే రాజకీయ, ఆర్థిక, సామాజిక, అంశాలను ప్రజలకు సులభంగా అర్థం చేయించగలరని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కృషిని విమలక్క బలంగా చేస్తుందని తన అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. సాంస్కృతిక ఉద్యమంలో ప్రజల కోసం ప్రాణాలర్పించిన కళాకారులు ఎందరో ఉన్నారని వారందరికీ జోహార్లు అర్పించారు. నేడు పాటలపై, మాటలపై నిర్బంధం కొనసాగుతుందన్నారు. 50 ఏళ్ల ప్రస్థానం చిన్న విషయం కాదని. ఎన్నో ఆలోచనలు, అనుభవాలను, ఆటంకాలను, దాడులను సమీక్షించుకొని మరింత శక్తితో ప్రజల కలలు నెరవేర్చేందుకై ముందుకు సాగాలని,దోపిడీ,పీడనలను ఎదిరించడానికి ప్రజా సంస్కృతిని నిర్మాణాన్ని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఎనిశెట్టి శంకర్ మాట్లాడుతూ...1970 దశకంలో ఏర్పడిన అరుణోదయ సమాజంలో ఉన్న దోపిడీ, పీడలకు వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు. అరుణోదయ పీడతుల పక్షాన నిలబడిందన్నారు. కుల పోరాటాలు,పర్యావరణ, బహుజన బతుకమ్మ, స్త్రీల సమస్యలను అరుణోదయ ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో.. రమేష్ పోతుల, ఏపూరి మల్సూర్, రాకేష్, అనిత( అరుణోదయ), ప్రొఫెసర్ కాసిం సార్, మోత్కూరు శ్రీనివాస్, అరుణ పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి ), పట్లోళ్ల నాగిరెడ్డి ఆర్ సి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, సుజ్ఞానమ్మ, సుధాకర్ (ఏపీ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ), రాము పవర్ (ముంబాయి ), బిఎస్ రాములు, ప్రొఫెసర్ లక్ష్మి, కాకి భాస్కర్, విరసం వరలక్ష్మి, జిలుకర శ్రీనివాస్, ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న,కోలార్ శాంతమ్మ( కర్ణాటక), రాయలసీమ కళావేదిక వెంకటసుబ్బయ్య, సుంకులు (ఏపీ ఆర్ సి ఎస్), ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్, ఆంధ్ర ప్రదేశ్ ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కరీం భాష, ఏపీ పీ డి ఎస్ యు రాష్ట్ర నాయకులు సతీష్, విశాఖ అరుణోదయ నాయకులు మస్తాన్, దప్పు భాస్కర్ (వస్తాది బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత), ప్రజా కళామండలి సత్తన్న, అరుణోదయ విజయ్, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు, సహాయ సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడానికి
## ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశం

**● గత ప్రభుత్వ నిర్వాకంతో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల్లో నెలకొన్న అవినీతికి అడ్డుకట్ట వేయాలి ● ఆయుష్ వైద్య సేవల్ని మరింత విస్తృతం చేయాలి ● ఔషధ, సుగంధ మొక్కల సాగు పెంపుపై దృష్టి పెట్టాలి ● మెరుగైన వైద్య సేవల కోసం వివిధ విభాగాలు మరింత సమన్వయంతో పనిచేయాలి ● గత 11 నెలలుగా 9 విభాగాల పనితీరుపై మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ 7 గంటల పాటు సమీక్ష**



**అమరావతి, మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి త్వరలో ఏడాది పూర్తి కానున్నందున వైద్య,ఆరోగ్య శాఖలోని 9 విభాగాల పనితీరును, సాధించిన ఫలితాల్ని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారంనాడు సమగ్రంగా సమీక్షించారు. వెలగపూడి సచివాలయంలో ఉదయం 10 గంటలకు మొదలైన సమీక్ష సాయంత్రం 6 గంటల వరకు సాగింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు వివిధ విభాగాధిపతులు ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. గత 11 నెలలుగా నమోదైన వైద్యులు మరియు సహాయక సిబ్బంది హాజరు, ఓపీ, ఐపీ సేవల తీరు, మౌలిక సదుపాయాల కల్పన, గత ప్రభుత్వ వారసత్వంగా సంక్రమించిన సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, వివిధ విభాగాల్లో ఖాళీలు, బడ్జెట్ వ్యయం తీరుతెన్నులు, స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ డాక్యుమెంట్ లో ఆరోగ్య రంగానికి సంబంధించిన లక్ష్యాల సాధనకు మార్గాలు, ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజాభిప్రాయం వంటి పలు అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష జరిగింది.

**నియామకాలకు ప్రణాళిక** గత ప్రభుత్వం చెప్పుకున్న దానికి భిన్నంగా వివిధ విభాగాల్లో భారీ స్థాయిలో నెలకొన్న ఖాళీలు, వాటి పర్యవసానంపై చర్చ అనంతరం ప్రాధాన్యతల ఆధారంగా ఈ ఖాళీలను భర్తీ చేయడానికి త్వరలో ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాలని మంత్రి ఆదేశించారు. సత్వర నియామకాల కోసం ఈ ప్రక్రియను రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపిపియస్సి) పరిధి నుంచి రాష్ట్ర వైద్య సేవల నియామక బోర్డుకు(ఏపిఎంఎస్ఆర్బి) మార్చడానికి తగు చర్యల్ని చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. గత 11 నెలలుగా వివిధ విభాగాల్లో జరిగిన నియామకాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరాలు తెలుసుకున్నారు.

**డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో అవినీతికి అడ్డుకట్ట**గత ప్రభుత్వ రాజకీయ జోక్యం, అక్రమాలతో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో నెలకొన్న అవినీతి సంస్కృతికి తక్షణమే అడ్డుకట్ట వేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. అవినీతితో కూడిన ఈ దోపిడీ వల్ల విలువైన ప్రజాధనం దారిమళ్లిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న ఆసుపత్రులు, అందుకు సహకరిస్తున్న దళారులు, అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,300 కోట్లు ఖర్చు చేసి గత ప్రభుత్వం చేసిన బకాయిలను తీర్చడం జరిగిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కూడా భారీ మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు జరిగాయని మంత్రి తెలిపారు. కూటమి ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పించేందుకు మిశ్రమ పద్ధతిని(హైబ్రిడ్) త్వరలో అమల్లోకి తీసుకురావాలని మంత్రి స్పష్టం చేశారు.

**ఆయుష్‌కు ప్రాధాన్యత** ఎంతో ప్రజాదరణ పొందుతున్న ఆయుష్ వైద్య సేవల్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసి రాష్ట్రంలో ఆయుష్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి సత్యకుమార్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ రంగం పునరుజ్జీవనానికి కేంద్రం సాయంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని...ఇందులో భాగంగా గత ఆర్థిక సంవత్సరానికి రూ.83 కోట్ల నిధుల్ని సాధించామని తెలుపుతూ...ఇందుకు భిన్నంగా 2021-24 మూడేళ్ల కాలంలో గత ప్రభుత్వం ఆయుష్ రంగంపై ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదని తెలిపారు. ఈ విభాగంలో 50 శాతానికి పైగా ఉన్న ఖాళీలను శీఘ్రగతిన భర్తీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఆయుష్ సేవల విస్తృతితో రాష్ట్రంలో మెడికల్ టూరిజం పెరిగే అవకాశముందని మంత్రి అన్నారు.

**ఔషధ, సుగంధ మొక్కల సాగుకు ప్రోత్సాహం** ఆరోగ్య, వాణిజ్యపరంగా ఎంతో ప్రయోజనకరమైన షధ మరియు సుగంధ మొక్కల సాగును పెంచాల్సిన అవసరముందని, ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. అటువంటి 30 రకాల మొక్కల పెంపకానికి రాష్ట్రంలో అనువైన వాతావరణం ఉందని, వీటి ఆరోగ్య మరియు వాణిజ్య విలువలపై రైతుల్లోచైతన్యాన్ని కలిగించాలని ఆయన సూచించారు.

## ఎన్నికల బదిలీలే ఏకైక ఉమ్మడి ఎజెండా..!

**● ప్రభుత్వ పెద్దల దృష్టికి బదిలీల సమస్య**
**● రెవెన్యూ ఉద్యోగ సంఘాల సమావేశంలో వి.లచ్చిరెడ్డి**





**హైదరాబాద్ మే 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ఎన్నికల బదిలీలే ఏకైక ఉమ్మడి ఎజెండాగా చేసుకొని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్దామని డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడి? పేర్కొన్నారు. సంప్రదాయబద్ధంగా జరిగే ఎన్నికల బదిలీలను ఇప్పుడు చేసుకోకపోతే.. భవిష్యత్తులో మరెప్పుడూ కూడా కాదన్నారు. ఈ అవకాశాన్ని రెవెన్యూ ఉద్యోగులుగా మనమంతా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. డిప్యూటీ కలెక్టర్ల సంఘం ఆధ్వర్యంలో వి.లచ్చిరెడి? నేతృత్వంలో రెవెన్యూ సంఘాలతో ప్రత్యేక సమావేశం ఈరోజు హైదరాబాద్ లో జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఐఏఎస్ అధికారులతో ఏర్పాటు చేసిన త్రి సభ్య కమిటీ దృష్టికి బదిలీల అంశాన్ని తీసుకెళ్దామని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో మనం ఎదుర్కొంటున్న ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయన్నారు. కానీ, అన్నింటి కంటే అతి కీలకమైనది ఎన్నికల బదిలీలేనన్నారు. బదిలీల అంశాన్నే మనమంతా ఉమ్మడిగా ఏకైక ఎజెండాగా రూపొందించుకోవాలని సూచించారు. మన రెవెన్యూ విభాగం వైపు నుంచి ఏకైక అంశంగా ఎన్నికల బదిలీలు ప్రధానమైన డిమాండ్‌గా కమిటీ ముందు పెట్టి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల బదిలీలు జరిగి సుమారు రెండేళ్లు కావస్తోందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగియగానే సాధారణంగానే జరగాల్సిన డీటీ, తహశీల్దార్ల బదిలీలు నేటికి కూడా కాలేదన్నారు. ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన డిప్యూటీ తహశీల్దార్లు, తహశీల్దార్లను తక్షణమే వారి పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని ప్రభుత్వ పెద్దల దృష్టికి కూడా తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సకాలంలో బదిలీలు జరుగకపోవడంతో ఆయా కుటుంబాలు తీవ్ర వేదనకు గురవుతున్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా పిల్లల చదువులు, అనారోగ్య సమస్యలతో మన రెవెన్యూ కుటుంబ సభ్యుల బాధలు, ఇబ్బందులు అనేకం ఉన్నాయన్నారు.ఇలాంటి పరిస్థితులో మనమంతా రెవెన్యూ కుటుంబంగా ఐక్యతతో ఐఏఎస్ అధికారుల త్రి సభ్య కమిటీ, ప్రభుత్వ పెద్దల దృష్టికి ఎన్నికల బదిలీల అంశాన్నే ఏకైక ఉమ్మడి ఎజెండాగా తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దశల వారీగా ఈ ప్రక్రియను చేపట్టేందుకు సమావేశంలో కార్యాచరణను రూపొందించినట్టుగా చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టీజీటీఏ రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధా, తదితరులు పాల్గొన్నారు.







గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ని కలిసి గ్రామీణ వైద్యుల సమస్యలపై వినతి పత్రం అందజేసిన రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు మరియు అర్.ఎం.పి. డబ్ల్యూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాగిపోగు కోటేశ్వర రావు తదితర నాయకులు "వార్తా ప్రభ,గన్నవరం

## చిరంజీవికి సుస్మిత చెల్లించే పారితోషికం ఎంత?



చాలా కాలంగా కాస్ట్యూమ్ డిజైనర్ గా ఉన్న మెగాస్టార్ చిరంజీవి పెద్ద కుమార్తె సుస్మిత నిర్మాణ రంగంలోకి అడుగు పెడుతున్న సంగతి తెలిసిందే. చిరంజీవి కథానాయకుడిగా అనీల్ రావిపూడి నిర్మిస్తున్న చిత్రం తో సుస్మిత నిర్మాతగా ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాతోనే గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్ మెంట్స్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసారు. ఇదే సంస్థలో ఓటీటీ వెబ్ సిరీస్ లు కూడా భాగస్వామితో కలిసి నిర్మిస్తున్నారు.అయితే సినిమా నిర్మాణంలోకి మాత్రం డాడ్ సినిమాతో రావడం ఇదే తొలిసారి. చిరంజీవికిది నెంబర్ పరంగా చూస్తే 157వ చిత్రం కావడం విశేషం. మరి ఈ సినిమా హీరోగా నటిస్తోన్న చిరంజీవికి ఆమె ఎంత పారితోషికం ఇస్తున్నారు? అన్నది ఆసక్తికరం. ఇదే తొలి సినిమా కాబట్టి కచ్చితంగా ఎంతో కొంత పారితోషికం చెల్లించాలి. మరి ఆ లెక్క ఎంత అన్నది తేలాలి. మార్కెట్ లెక్కల ప్రకారం ఆయనకు చెల్లించా ల్సింది చెల్లించాల్సిందే.ఈ సినిమా నిర్మాణంలో సాహుగారపాటి కూడా భాగమవుతున్నారు. సుస్మితతో కలిసి నిర్మిస్తున్నారు. కాబట్టి చిరంజీవికి అడ్వాన్స్ గా ఇద్దరు కలిసి కొంత చెల్లించి ఉండాలి. మిగిలిన మొత్తం చిత్రీకరణ అనంతరం చెల్లిస్తారు. కూతురు కదా? అని చిరంజీవి పారితోషికం విషయంలో కుమార్తెకు ఏమీ ఎలాంటి మినహా యింపులు ఉండవు. చిరంజీవి సినిమాలకు కాస్ట్యూమ్ డిజైనర్ గా పనిచేసినంత కాలం ఆమె కొంత పారితోషికం నిర్మాణ సంస్థల నుంచి అందుకునేవారు.ఇప్పుడు ఆ స్థాయి నుంచి పారితోషికం చెల్లించే స్థాయికి ఎదిగారు. అలాగని కాస్ట్యూమ్ డిజైనర్ వృత్తికి దూరమవ్వరు. తాను నిర్మిస్తున్న సినిమాకు కూడా తానే కాస్ట్యూమ్ డిజైనర్ అని సమాచారం. అలా చేయగల్గితే డిజైనర్ ఖర్చులు లేనట్లే. లేదంటే అదనంగా డిజైనింగ్ కి సంస్థ ఖాతా నుంచి చెల్లించాల్సి ఉంటుంది.

## రాజ్ నిడిమోరు – సమంత బిగ్ స్టెప్‌కు రెడీ?



ఏ బంధం ఎలా ముడిపడుతుందో ఎవరూ చెప్పలేరంటారు. సమంత విషయంలోనూ ఇదే జరుగుతోందా? అంటే తాజా పరిణామాలు అవుననే సమాధానం చెబుతున్నాయి. నాగచైతన్యతో విడిపోయిన సమంత గత కొంత కాలంగా ఒంటరిగా ఉంటోంది. అయితే తను ది ఫ్యామిలీ మ్యాన్ 2 సిరీస్ డైరెక్టర్లలో ఒకరైన రాజ్ నిడిమోరుతో రిలేషన్‌లో ఉంటోందని గత కొంత కాలంగా వరుస కథనాలు నెట్టింట వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఆ వార్తలని నిజం చేస్తూ సమంత తొలి సారి నిర్మాతగా మారి నిర్మించిన శుభం మూవీకి రాజ్ నిడిమోరు క్రియేటివ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు.దీంతో వీరిద్దరిపై ఊహాగానాలు మరింతగా పెరిగాయి. దానికి మరింత ఆజ్యం పోస్తూ సమంత శుభం%-% సక్సెస్ సెలబ్రేషన్స్‌లో భాగంగా టీమ్‌తో కలిసి ఫొటోలకు పోజులిచ్చింది. అదే సమయంలో రాజ్ నిడిమోరు భుజంపై తలవాల్చి ఆసక్తికరంగా పోస్ట్ పెట్టింది. శుభంతో అద్భుతమైన ప్రయాణం మొదలైంది%-% అంటూ ఆసక్తకరంగా స్పందించింది. ఈ పోస్ట్ నెట్టింట వైరల్ కావడంతో సామ్, రాజ్ నిడిమోరు బంధాన్ని కన్ఫర్మ్ చేస్తూ రాజ్ నిడిమోరు వైఫ్ శ్యామాలి ఇన్ స్టా వేదికగా పోస్ట్ చేసింది.నా గురించి ఆలోచించి, విని మాట్లాడే వారితో పాటు నన్నుకలిసి, నాతో మాట్లాడి, నా గురించి రాసేవారందరికీ ప్రేమ, ఆశీస్సులు పంపుతున్నా అని ఇన్‌స్టాలో షేర్ చేయడంతో సరికొత్త చర్చ మొదలైంది. ఈ చర్చ జరుగుతుండగానే సామ్, రాజ్ నిడిమోరులకు సంబంధించిన షాకింగ్ విషయాన్ని %-%పింక్ విల్ల సౌత్%-% తాజాగా వెల్లడించింది. నెట్టింట గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్నట్టుగానే రాజ్ నిడిమోరు, సమంత త్వరలో ఒక్కటి కాబోతున్నారని, ఇద్దరు కలిసి ఉండేందుకు ప్రాపర్టీస్‌ని వెతుకుతున్నారని సంచలన కథనాన్ని ప్రచురించింది.అంతే కాకుండా త్వరలో వీరిద్దరు బిగ్‌స్టెప్ తీసుకోబోతున్నారని, ఇద్దరు కలిసి ఉండటానికి కావాల్సిన ప్రాపర్టీని ప్రస్తుతం వెతికే వేటలో పడ్డారని పేర్కొంది. ఇప్పటికే రాజ్ నిడిమోరు 2022లో భార్య శ్యామాలితో విడాకులు తీసుకున్నాడని, వీరిద్దరికి ఎలాంటి సంతానం లేదని, వీరికి పాప ఉందన్న ప్రచారంలో నిజం లేదని పేర్కొంది. అంతే కాకుండా సామ్, రాజ్ నిడిమోరు ఇద్దరూ రిలేషన్‌షిప్ లో భాగంగానే పిక్‌లేబిల్ పేరుతో స్పోర్ట్స్ రంగంలోకి అడుగుపెట్టారని వెల్లడించింది. దీంతో ప్రస్తుతం సామ్, రాజ్ నిడిమోరుల రిలేషన్‌షిప్ కు సంబంధించిన న్యూస్ నెట్టింట వైరల్‌గా మారింది.

## 'హరిహర వీరమల్లు' ట్రైలర్ పై సాలిడ్ రిపోర్ట్స్!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నిధి అగర్వాల్ హీరోయిన్ గా దర్శకుడు జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రం "హరిహర వీరమల్లు" కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం కోసం ఎదురు చూస్తున్న అభిమానులకి ఇపుడు సమయం దగ్గర పడుతుంది. దాదాపు జూన్ లోనే రిలీజ్ ఉంటుంది అనే టాక్ ఇపుడు స్ప్రెడ్ అవుతుండగా దీనితో పాటుగా ఈ సినిమా అవైటెడ్ ట్రైలర్ పై సాలిడ్ బజ్ ఇపుడు వినిపిస్తుంది.దీని ప్రకారం అయితే వీరమల్లు ట్రైలర్ అదిరింది అని తెలుస్తుంది. మేకర్స్ ఒక స్టన్నింగ్ ట్రైలర్ కట్ ని రెడీ చేశారట. విడుదల అయ్యాక డెఫినెట్ గా ఈ ట్రైలర్ అందరినీ మెప్పించే లెవెల్లో ఉంటుంది అని సాలిడ్ రిపోర్ట్స్ ఇపుడు వినిపిస్తున్నాయి. మొత్తానికి అయితే హరిహర వీరమల్లు ట్రైలర్ ఇపుడు అంతా పాజిటివ్ గానే కనిపిస్తుంది. మరి చూడాలి ఈ ట్రైలర్ ఎప్పుడు వస్తుంది ఏంటి అనేది.

# వృద్ధమాతలకు పండ్లు, నూతన వస్త్రాలు పంపిణీ..



**గుడివాడ,మే 15 (వార్తాప్రభ) :** గురువారం ఉదయం ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మేనేజింగ్ ట్రస్టీ లింగం చిట్టిబాబు వితరణతో వారి కుటుంబ సభ్యురాలు స్వర్గీయ నాదెండ్ల వెంకట కృష్ణ వేణి జ్ఞాపకార్థం కరుణ పీఠం మరియు శాంతి వృద్ధాశ్రమంలోని వృద్ధ మాతలకు పండ్లు, నూతన వస్త్రలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ 204 జిల్లా ఎలెక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ది 18.5.25 (ఆదివారం) ఎన్టీఆర్ కాలనీ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి మందులు కళ్ళజోళ్ళు అందజేయబడతాయి అని తెలియజేశారు. క్లబ్ అధ్యక్షుడు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, బొప్పన కుటుంబరావు, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, పూర్వ గవర్నర్ బొగ్గవరపు తిరుపతయ్య, కూరాకుల శ్రీ విష్ణు, కొమరోలు రామకృష్ణ, మెరుగుమాల శివరామకృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం నందు నేడు శ్రీ లక్ష్మీ గణపతి హోమం



**గుడివాడ,మే 15 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణం, మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం లో ది. 16-05-2025 (శుక్రవారం) వైశాక మాసం శుద్ధ చవితి సంకట హర చతుర్థి పర్వదినం సందర్భముగా శ్రీ స్వామి వారి ఆలయ ఆవరణలో వేదపండితులచే ఉదయం 9-30లకు శ్రీ లక్ష్మీ గణపతి హోమం పూజా కార్యక్రమము జరుగునని కార్యనిర్వాహ్నధికారి యార్లగడ్డ వాసు ప్రకటనలో తెలియజేశారు. ఈ యొక్క హోమం పూజా కార్యక్రమము చేయించు కొను భక్తులు రూ॥ 516/-లు దేవస్థానం ఆఫీస్ నందు చెల్లించి తమ యొక్క గోత్ర నామములు నమోదు చేయించుకోవలసినదిగా కోరుచున్నాము. ఈ యొక్క హోమం పూజలో పాల్గొన్న ఉభయ దాతలకు పూజా సామాను దేవస్థానం వారే సమ కూర్చేదరని మరియు వారికీ హోమం కుంకుమ, శేష వస్త్రం, జాకెట్టు, ప్రసాదం అందచేయబడునని పేర్కొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.. సిఐటియు



**గుడివాడ,మే 15 (వార్తాప్రభ) :** గురువారం స్థానిక ఆటోనగర్లో మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాల్సిందిగా బొంతు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణి చేశారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వాలు చేస్తున్నటువంటి నిర్ణయాలను కార్మికులను ఉద్దేశించి నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా కోరుతూ కార్మిక కర్షకులు అందరూ ఐక్యంగా దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి, గుడివాడ పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్ శివ, ఆర్ కొండ ,నాగరాజు, రాంబాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉన్నం నరసింహారావు పుట్టినరోజు సందర్భంగా ఫలహారాలు పంపిణీ



**నందిగామ,మే 15 (వార్తాప్రభ) :** టిడిపి సీనియర్ నాయకులు ఉన్నం నరసింహారావు పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం నాయకులు నందిగామ ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పేషెంట్లకు ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేనివిధంగా ప్రజలు కూటమికి 94శాతం సీట్లు ఇచ్చారు. సునామీ మాదిరి ప్రజలు ఇచ్చిన తీర్పుతో చరిత్ర తిరగరాశాం, దీనివెనుక కార్యకర్తల కష్టం, త్యాగాలు ఉన్నాయి. నాలుగున్నర దశాబ్దాల్లో అధికారం, ప్రతిపక్షం రెండూ చూశాం. అయితే గత అయిదేళ్ల లాంటి అరాచక పాలన ఇదివరకెన్నడూ చూడలేదు. గతంలో చంద్రబాబు పరామర్శకు వెళ్తే ఎవరూ ఆపే సాహసం చేయలేదు. 2019 నుంచి 24వరకు భయానక పరిస్థితులు కల్పించారు, చంద్రబాబుగారు బయటకు రావాలంటే ఇంటి గేట్లకు తాళ్లు కట్టేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే బి.ఫాంలు పట్టుకెళ్లారు, ఇళ్లు ధ్వంసం చేశారు. పుంగనూరులో అంజిరెడ్డి తాత మీసాలు మెలేసి తొడగొట్టి నామినేషన్ వేశారు. ఆయనే నాకు స్ఫూర్తి. పల్నాడులో మంజులారెడ్డి అనే తెలుగు మహిళ బూత్ ఏజంటుగా ఉన్నందుకు కత్తులతో దాడిచేసినా పోలింగ్ అయ్యే ఓటింగ్ మిషన్ సీల్ వేసేవరకు అక్కడే ఉన్నారు. పల్నాడులో చంద్రయ్య మెడపై కత్తిపెట్టి జై జగన్ అనమంటే జై చంద్రబాబు అన్నందుకు మెడకోసి హత్యచేశారు, అయిదేళ్ల రాక్షస పాలనలో అనేక కష్టాలు మనం ఎదుర్కొన్నాం.

# దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ నివారణ సాధ్యం...

- మురుగు నీటి నిల్వలను ఆరికట్టి దోమలను నివారిద్దాం...
- ప్రజల భాగస్వామంతోనే డెంగ్యూ నివారణ సాధ్యం...
- జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ.

**విజయవాడ, మే 15 (వార్తాప్రభ) :** దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ వ్యాధిని ఆరికట్టగలుగుతామని అధికారులు, ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నివారణ చర్యలు చేపట్టి ప్రాణాంతక డెంగ్యూ వ్యాధి ప్రబల కుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ఈనెల 16 తేదీ జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ వ్యాధి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నగర పాలక సంస్థ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి అనంతరం అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ వ్యాధిని ఆరికట్టగలుగుతామన్నారు. దోమల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా సంబంధిత అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు దోమల ద్వారా సంక్రమిస్తాయని, డెంగ్యూ వ్యాధి ఈడిస్ ఈజిప్ట్ దోమ కాటు ద్వారా సంక్రమిస్తుందని దోమలు వ్యాప్తిచెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోనేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువైన దోమల ద్వారా మలేరీయా ఫైలేరియా డెంగీ, చికున్ గున్యా, మెదడు వాపు, వంటి వ్యాధులు వ్యాప్తిస్థాయన్నారు. నివాస పరిసరాల ప్రాంతాలలో సాధారణంగా ఆనాఫిలస్, క్యూలెక్స్, ఏడిస్, మాన్సోనియా, ఆర్మిజరిస్ దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. డెంగ్యూ వ్యాధిని వ్యాప్తిచేసే ఆడ దోమ ఉదయం, సాయంత్ర వేళల్లో చెమట పట్టే శరీర భాగాలపై కుట్టి రక్తాన్ని పీల్చుకొని నిల్వ ఉన్న నీటి పై గుడ్లను పెట్టి సంతానోత్పత్తి చేసుకొంటాయన్నారు. ప్రజలు ఉదయం సాయంత్రం వేళల్లో కిటికీలను మూసి ఉంచుకోవడం ద్వారా దోమలు ఇంట్లోకి రాకుండా చూసుకోవాలనన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో మాత్రమే డెంగ్యూ దోమలు సంతానోత్పత్తి చేసేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఇంటిలో, ఆరుబయట నీటి నిల్వలు లేకుండా పొడిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అధిక జ్వరం, తలనొప్పి.



కంటి వెనుక భాగంలో నొప్పి, కండరాల నొప్పి, చర్మంపై గుండ్రటి మచ్చలు వంటి లక్షణాలు ఉన్న వారికి వెంటనే డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలన్నారు. డెంగ్యూ పరీక్షలను ప్రైవేట్ ఆసుపత్రులలో కాకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గల ప్రత్యేక ల్యాబ్ ద్వారా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో కాలువలు కొండల కారణం వలన దోమల బెడద ఎక్కువగా ఉంటుందని నగర పాలక సంస్థ, జలవనరుల శాఖ అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు కాలువులను శుభ్రపరచి మురుగు నీటి నిల్వలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యాంటీ లార్వా ఆపరేషన్ ప్రక్రియను ప్రతి సచివాయాలనికి అనుసంధానించాలని అన్నారు. అధికారులు ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు బాగస్వామ్యంతో నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిద్ది డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జూన్, జూల్కై మాసాలలో వర్షాలు పడే సమయంలో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పూల కుండీలు, ఖాళీడబ్బాలు, టైర్లు, ప్లాస్టిక్ సీసాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణకు అధికారులు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మలేరియ అధికారి వి. మోతిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యం సుహాసిని, వైద్య ఆరోగ్య శాఖ, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీవ వైవిధ్య పరిరక్షణపై అవగాహన - జిల్లా స్థాయి పోటీలు సందడి



**కాకినాడ,మే 15 (వార్తాప్రభ) :** మే 22న జరగనున్న అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో, స్థానిక శాఖా గ్రంథాలయం, గాంధీనగర్ ప్రాంగణం(వివేకానంద పార్కు)లో గురువారం నాడు జిల్లాస్థాయి చిత్ర లేఖనం, క్విజ్ పోటీలు,ప్రదర్శన (ఎగ్జిబిషన్) కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకూ చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లా నలుమూలల నుంచి 48 పాఠశాలలు,కళాశాలల నుండి వచ్చిన 218 మంది విద్యార్థుల ఉత్సాహభరిత హాజరుతో ఈ కార్యక్రమం చైతన్యవంతంగా సాగింది. ప్రధాన అతిథిగా హాజరైన రాష్ట్ర జీవవైవిధ్య మండలి ప్రాంతీయ సమన్వయకర్త వి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, "జీవ వైవిధ్యం భూమికి శ్వాస వంటిది. ప్రతి జీవికి భూమిపై హక్కు ఉంది. వాటి సంరక్షణ మన అందరి బాధ్యత" అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. అటవీ శాఖ రెంజర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ మాట్లాడుతూ, "ప్రతి ఏడాది దాదాపు 10 వేల జీవజాతులు అంతరించిపోతున్నాయి. ఇది ఆందోళనకరమైన అంశం. మన ఉనికే ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉంది" అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రంథాలయ పరిపాలనాధికారి ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ, "పర్యావరణాన్ని కాపాడాలంటే ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని పూర్తిగా మానాలి" అని హితవు పలికారు. చేయుత ఫౌండేషన్ అధ్యక్షులు డా.ఎం.రవి కుమార్,యంగ్ మైండ్స్ అధ్యక్షులు వాకడ వెంకటరమణ,నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కె.వి.కె. మహేశ్వర రావులు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి జీవిత భాగం కావాలని సూచించారు. బాల వేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ పర్యావరణ గీతాల ద్వారా కార్యక్రమాన్ని శ్రావ్యంగా తీర్చిదిద్దారు. పప్పెట్రి శిక్షకులు పిల్లి గోవిందరాజులు నిర్వహించిన పప్పెట్రి షో విద్యార్థుల ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమంలో కేసరి శ్రీనివాసరావు,చింతా నారాయణమూర్తి, చిన్నబాబు, జి.సావిత్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులతో జీవ వైవిధ్య పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**చిత్ర ప్రదర్శనకు విశేష స్పందన..** ఈ సందర్భంగా మదర్ థెరిస్సా ఆర్ట్స్ అకాడమీ, మండపేట ఆధ్వర్యంలో డా.ఎం.సత్యనందం నిర్వహించిన జీవవైవిధ్య చిత్ర ప్రదర్శన (ఎగ్జిబిషన్) ప్రజల దృష్టిని ఆకర్షించింది. పక్షులు,వృక్షాలు,అడవి జంతువుల విశిష్టతను చిత్ర కళ,మోడల్స్, ఫోటోగ్రఫీ రూపంలో అందించటం ద్వారా పర్యావరణ ప్రేమను ప్రేరేపించే అంశాలను ప్రజల్లో నాటారు.

# రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. చిన్నచిన్న ప్లాంట్ల ద్వారా అగ్రికల్చర్ వేస్ట్‌ను సర్క్యులర్ ఎకానమీగా మార్చాలి. అగ్రికల్చర్ వేస్ట్‌ను సద్వినియోగం చేసుకునే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి' అని సిఎం సూచించారు.

**6వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :** 6వ ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 19 సంస్థలకు సంబంధించి రూ. 33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

**ఐ అండ్ సి డిపార్ట్‌మెంట్ :** 1) డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : కుమరవరం, అనకాపల్లి జిల్లా – రూ.1,560 కోట్ల పెట్టుబడులు, 1,800 ఉద్యోగా లు 2) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : పాలసముద్రం, శ్రీ సత్యసాయి జిల్లా – రూ.1,400 కోట్ల పెట్టుబడులు, 800 ఉద్యోగాలు 3) పీయూఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : ఓర్వకల్, కర్నూలు జిల్లా – రూ.1,286 కోట్ల పెట్టుబడు లు, 1,200 ఉద్యోగాలు 4) బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా – రూ.2,300 కోట్ల పెట్టుబ డులు, 1,750 ఉద్యోగాలు 5) జుపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా – రూ.2,700 కోట్ల పెట్టుబడులు, 2,216 ఉద్యోగాలు

**టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్ :** 6) రాంభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా – రూ.228 కోట్ల పెట్టుబడులు, 250 ఉద్యోగాలు 7) మోహన్ స్పిం టెక్స్ : మాలవల్లి, కృష్ణా జిల్లా – రూ.482 కోట్ల పెట్టుబడులు, 1,525 ఉద్యోగాలు 8) ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ : అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా – రూ.1,779 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు

**ఏపీఐఐసీ డిపార్ట్‌మెంట్ :** 9) వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా – రూ.1,061 కోట్ల పెట్టుబడులు, 10,098 ఉద్యోగాలు 10) అలీప్ కుప్పం : చిత్తూరు జిల్లా – రూ.5 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు

**ఎనర్జీ డిపార్ట్‌మెంట్ :** 11) నితిన్ సాయి కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : ఏలూరు జిల్లా – రూ.150 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు 12) దేశ్‌రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు – రూ.2,920 కోట్ల పెట్టుబడులు, 230 ఉద్యోగాలు 13) ఆంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కడప జిల్లా – రూ.3,941 కోట్ల పెట్టుబడులు, 260 ఉద్యోగాలు 14) బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు – రూ.9,000 కోట్ల పెట్టుబడులు, 3,900 ఉద్యోగాలు

**టూరిజం డిపార్ట్‌మెంట్ :** 15) బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్ పి: తిరుపతి – రూ.150 కోట్ల పెట్టుబడులు, 350 ఉద్యోగాలు 16)స్రవంతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి – రూ.327 కోట్ల పెట్టుబడులు, 570 ఉద్యోగాలు 17) వరుణ్ హాస్పటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం – రూ.899 కోట్ల పెట్టుబడులు, 1,300 ఉద్యోగాలు

**ఐటీ డిపార్ట్‌మెంట్ :** 18) డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా – రూ.2,475 కోట్ల పెట్టుబడులు, 5,150 ఉద్యోగాలు 19) సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : కర్నూలు జిల్లా – రూ.1,057 కోట్ల పెట్టుబడులు, 622 ఉద్యోగాలు

# కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి



**కాకినాడ,మే 15 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 2021 ముందు వరకు నక్షత్ర అనే కాంట్రాక్టు ఏజెన్సీ ద్వారా ఎంఎన్ఓ,ఎఫ్ ఎన్ ఓ, ఇతర విభాగాలలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులను 2021 తర్వాత తొలగించారు.దీంతో వారు సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఎదురుగా శిబిరం ఏర్పాటు చేసుకుని పోరాటం చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు హైకోర్టు వారు తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి అని కోరుతూ జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్ కలిసి వినతి పత్రం అందజేశారు.

# అత్యంత వైభవంగా "హజరత్ సయ్యద్ షా మీరా హుస్సేని" (ర అ) వారి"గంధం" మహోత్సవం



**నందిగామ,మే 15 (వార్తాప్రభ) :** స్థానిక పెద్ద మసీదు ఆవరణలో గల హజరత్ సయ్యద్ షా మీరా హుస్సేని (ర అ) వారి గంధం ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆర్ టి సి బస్ స్టాండ్ ఎదురుగా గల దర్గా షరీఫ్ ముజావర్ లేట్ గౌసుల్లా ఇంటివద్ద నుండి హజరత్ వారి "గంధం"అధిరోహించిన అశ్వం పట్టణ వీధులలో ఊరేగి దర్గా షరీఫ్ కు చేరుకుంది.నేడు హజరత్ వారి "చిరగా"(దీపారాధన) అనంతరం దర్గా షరీఫ్ వద్ద భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడమైనదని ముజావర్లు తెలిపారు.

# 10, 11 వార్డులలో ఉన్న సమస్యలపై స్పందించిన కమీషనర్ మనోహర్



**గుడివాడ,మే 15 (వార్తాప్రభ) :** గుడ్ మార్నింగ్ గుడివాడ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం గుడివాడ పట్టణం 10, 11 వ వార్డ్‌లను మున్సిపల్ కమీషనరు ఎస్ మనోహర్ సందర్శించారు. తొలుత మునిసిపల్ కమిషనర్ 10 వ వార్డులో సమస్యలు తెలుసుకోవడానికి వచ్చారు. డ్రైనేజీ సమస్య అలాగే వినాయకుని గుడి దగ్గర చెత్త వేయకుండా చూడమని కొన్ని చోట్ల లైట్స్ వెయ్యమని స్థానికులు కోరారు. అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ 10వ వార్డు ఇంచార్జ్ సుంకర వెంకట్ టీడీపీ నాయకులు షేక్ సర్కార్ 10వ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు.. :** 11వ వార్డు లో ముఖ్యంగా ఉన్న మంచి నీటి సమస్య మరియు డ్రైనేజీ, శానిటేషన్, సమస్యలను 11వ వార్డ్ టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ క్రమంలో గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ అభివృద్ధి చెందుతుందని స్థానికులతో కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కరీమల్లా, పట్టపు చిన్న, బాజీ బుడ, సమీ, రైజ్వాన్, రఫీ, బజని, మోబీన్, బాబావాలి, జలీల్, మున్సిపల్ మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లాయిపాలెం గ్రామ టిడిపి కమిటీ ఏకగ్రీవం



**గుడివాడ,మే 15 (వార్తాప్రభ) :** గురువారం ఉదయం మండల పరిధిలోని మల్లయిపాలెం గ్రామ తెలుగుదేశంపార్టీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవ ఎన్నికయ్యారు. గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉంగరాల మురళి ఎన్నిక అవడం జరిగింది. అలాగే సెక్రటరీగా మహమ్మద్ ఇసాక్, వైస్ ప్రెసిడెంట్ అత్తోట ధర్మతేజ, కోశాధికారిగా షేక్ నూరు, గ్రామ కార్యనిర్వహణ కార్యదర్శులు దుడ్డు నాగ రవి, కోల గంగాధర్ రామాంజనేయ దాసు, యార్లగడ్డ గోపాలకృష్ణ . గ్రామ కార్యదర్శులు లుక్కా అశోక్ కుమార్, నత్తభూలక్ష్మి, పొడిచేటి సాయి లను ఎన్నుకోవడం జరిగింది.

# గుడివాడ వాకర్స్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణి..



**గుడివాడ,మే 15 (వార్తాప్రభ) :** ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ముఖ ద్వారం దగ్గర మజ్జిగ పంపిణీ కార్యక్రమం 13వ రోజు దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమం ప్రధాన దాత బొగ్గవరపు తిరుపతయ్య . ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డి.వి.సత్యనారాయణ, సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి, ట్రెజరర్ మోహన్ రావు, జిల్లా సెక్రెటరీ చిన్నం గంగాధర్, డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవరావు, వీరశేఖర్, కసెట్టి ఉమా మహేశ్వరరావు, చంద్రశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, అయితే గోపాలకృష్ణ, జవ్వాజి గంగరాజు, నారాయణ రెడ్డి, ఆర్.కె. మరియు అనేకమంది వాకర్సు మిత్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# డిజిహెచ్‌పిఎస్ గుడివాడ డివిజన్ అధ్యక్షులుగా కొమ్ముల..



**గుడివాడ,మే 15 (వార్తాప్రభ) :** దళిత గిరిజన హక్కుల పరిరక్షణ సమితి గుడివాడ డివిజన్ అధ్యక్షులుగా కొమ్ముల సురేష్ ని నియమించటం జరిగింది. ఈ క్రమంలో దళిత గిరిజన సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అధికారులతో సంప్రదిస్తూ పరిష్కారానికి కృషి చేస్తారని ఆకాంక్షిస్తున్నట్లు నేతలు పేర్కొన్నారు. నియామక పత్రం అందజేసిన వారిలో సమితి లీగల్ అడ్వయిజర్ ఆవుల ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.కే. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో సుందరి సుబ్బారావు అర్ధనారీశ్వరం పుస్తకం ఆవిష్కరణ



**కాకినాడ,మే 15 (వార్తాప్రభ) :** శ్రీ శ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవం ఏలూరులో అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్ కుమార్ జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, అధ్యక్షురాలు జి .ఈశ్వరి భూషణం, మేడం ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి. పార్థ సారధి ఆధ్వర్యములో జరిగిన ఈ ప్రపంచ సాహితీ సంబరాలలో దివంగత నటులు ప్రయోక్త డైరెక్టర్ ప్రొడ్యూసర్ ఎస్ ఎస్ ఆర్ కె.గురు ప్రసాద్ రచించి దర్శకత్వం వహించిన సుందరి సుబ్బారావు,అర్ధ నారీశ్వరం నాటిక పుస్తకం ఆవిష్కరణ జరిగినది. కళావేదిక చైర్మన్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ రచించి దర్శకత్వం వహించడం చాల అరుదని అలాంటి కీ.శే గురు ప్రసాద్ డైరెక్షన్ లో సుందరి సుబ్బారావు నాటికలో వేదిక మెంబర్ తురగా సూర్యారావు యాక్టు చేయడం నటనకు సార్థకత చేకూరిందని, సమాజానికి స్ఫూర్తి ఇచ్చే నాటిక నాటకాలలో నటించాలని సూచించారు.నాటికలో హీరో పాత్రను యిచ్చి ప్రోత్సహించిన గురువు, దైవం దివంగత గురు ప్రసాద్ కు సూర్యారావు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు తాగునీటిని అందించేందుకు ప్రణాళికలు...

**● నీటి సమస్యను అధిగమించేందుకు కృష్ణానది నుంచి పైప్ లైన్ నిర్మాణం**





**పెడన,మే 15 (వార్తాప్రభ) :** జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి తాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గురువారం ఆయన తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద ఆకుమర్రు సమగ్ర రక్షిత నీటి సరఫరా అభివృద్ధి పనులు యస్. యస్ ఫిల్టర్స్ మరమత్తుల శంఖుస్థాపన కార్యక్రమములో పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మచిలీపట్నం పరిసర ప్రాంతంలోని ప్రజలకు తాగునీటిని అందించేందుకు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు నాడు దాదాపు 200 ఎకరాల్లో తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటు చేశారని, నాటి నుంచి టిడిపి అధికారంలో ఉన్న సమయంలో వాటి నిర్వహణ బాధ్యతలను చేపడుతూ వస్తోందన్నారు. 2014-19 టిడిపి ప్రభుత్వ హాయంలో పాత వాటి స్థానంలో నాణ్యమైన పైపులైన్లను నిర్మించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. నేడు రూ. 2.40 కోట్ల వ్యయంతో ఆకుమర్రు సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకానికి నాలుగు ఫిల్టర్ బెడ్ల మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులకు నిధులను వెచ్చిస్తున్నామన్నారు. ఈ స్కీము ద్వారా మచిలీపట్నం మండలంతోపాటు పెడన నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు దాదాపు 55 వేల మంది జనాభాకు ప్రతిరోజు తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు కలిపి దాదాపు రూ.2 వేల కోట్ల జల్ జీవన్ మిషన్ కేంద్ర ప్రభుత్వ నిధులు అందుబాటులో ఉన్నాయని, వీటికి రాష్ట్ర ప్రభుత్వ నిధులను జోడించి విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు పైప్ లైన్ నిర్మాణం చేపట్టి పూర్తిస్థాయిలో నీటిని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలలో సిసి రోడ్లు, అదేవిధంగా గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం ద్వారా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టామన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్ను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ఏట రూ.33 వేల కోట్లను వెచ్చిస్తోందన్నారు. పాఠశాలలు పున ప్రారంభించే నాటికి కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా రూ.15 వేలు నేరుగా వారి తల్లులు ఖాతాలకు జమ చేస్తామన్నారు. అదేవిధంగా ఉచిత గ్యాస్ కు సంబంధించిన నగదు మొత్తాన్ని ముందుగానే లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసే విధంగా రూపకల్పన చేస్తున్నామని, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలోనే ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తాగునీటి సమస్య తీర్చేందుకు అవసరమైన నిధులను కేటాయించి కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. పెడన నియోజకవర్గంలోని దాదాపు అన్ని రక్షిత మంచినీటి పథకాలకు గత ప్రభుత్వ హయాంలో అవసరమైన నిధులు కేటాయింపు జరగక మరుగున పడ్డాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిల్టర్ బెడ్లు తదితర పనుల మరమ్మతులకు నిధులను కేటాయిస్తున్నారన్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే సుపరిపాలన అందిస్తున్నామని, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నామన్నారు. తరకటూరులోని సమగ్ర రక్షిత మంచినీటి పథకం ద్వారా పెడన నియోజకవర్గంలోని పెడన మున్సిపాలిటీతో పాటు తాగునీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాలకు అందిస్తున్నారని, అదే రీతిలో గూడూరు గ్రామానికి సైతం తాగునీరు అందించే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని) కూటమి నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) డీసీ చైర్మన్ స్వామి మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గోపు సత్యనారాయణ ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపేక్షిస్తే చెట్లు మిగలవు...

**● వాల్టా చట్టప్రకారం చర్యలు తీసుకోండి - ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.**





**చల్లపల్ల/అవనిగడ్డ,మే 15 (వార్తాప్రభ) :** ఇష్టారాజ్యంగా వాల్టా చట్టం ఉల్లంఘించి రోడ్ల పక్కన, ప్రభుత్వ స్థలాల్లో చెట్లను ఎవరైనా నరికితే ఉపేక్షించేది లేదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం చల్లపల్లి, మోపిదేవి మండలాల పరిధిలోని పెద్దకళ్లే పల్లి రోడ్డులో దారి పొడవున పలు చోట్ల చెట్లను మట్టానికి నరికివేసిన



తీరును జాతీయ రహదారి-216 పక్కన మొక్కలు తగలబెట్టిన వైనాన్ని అధికారులతో కలిసి ఎంఎల్ఏ పరిశీలించారు. ఈ ఘటనలపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత పట్టించుకోకుండా ఎవరికి వారు ఇష్టారాజ్యంగా చెట్లను నరికితే సహించేది లేదన్నారు. ఒక మొక్క నాటి సంరక్షించి పెంచటం కష్టమని,చెట్లను నరకటం ఉపేక్షించరాని నేరం అన్నారు. తహసీల్దార్ అనుమతి లేకుండా చెట్లు నరకకూడదని స్పష్టం చేశారు. అధికారులు ఉపేక్షిస్తే చెట్లు మిగలవని ఆందోళన వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో అధికారులు ఖచ్చితంగా చట్టాన్ని పరిరక్షించి అమలు చేయాలని స్పష్టం చేశారు. చెట్ల సంరక్షణకు అధికారులతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.గత ప్రభుత్వంలో సీఎం పర్యటన రూట్ ఎటు ఉంటే అటు ఇష్టారాజ్యంగా చెట్లు నరికేశారని, అలాంటి పాలన వద్దని ప్రజలు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశారన్నారు. ఇంకా అలాంటి ఆలోచనలు అమలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే ఇష్టారాజ్యంగా చెట్లు నరికిన , తగలబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .చెట్లు నరికింది ఎంతటి వారినైనా సహించకుండా వాల్టా చట్టం అమలు చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చట్టాల అమలులో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ డీ.వనజాక్షి, ఎంపీడీఓ డాక్టర్ ఏ.వెంకటరమణ, స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సీఐ కే.ఈశ్వరరావు, ఎస్ఐ పీ.ఎస్.వీ సుబ్రహ్మణ్యం, వీఆర్ఓలు మత్తి గోపాలకృష్ణ, అమలేశ్వరరావు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# బాపులపాడు పంచాయితీలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించండి



**హనుమాన్ జంక్షన్,మే 15 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో గతంలో పెంచిన ఇంటి పన్నుల విధానంపై చర్చించేందుకు పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా పంచాయతీ అధికారి జె. అరుణ బాపులపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బాపులపాడు గ్రామ ప్రజలు ,పెద్దలు, నాయకులు, జనసేన నేత చలమలశెట్టి రమేష్ బాబు, వేగుంట రాము, బాపులపాడు సర్పంచ్ సరిపల్లి కమలాబాయ్ , ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ , యల మంచిలి మూర్తి వీర మహిళలు, సింగవరపు సూర్యావతీ, పరుచూరి సుజిని, బండారు లక్ష్మీ ప్రసన్న,జనసేన నాయకులుషేక్ అహ్మద్,వడ్డి నాగేశ్వరావు,వడ్డి తరుణ్,బార్గవ్ ఆశోక్ రామినేని శివరామ కృష్ణ, పర్వతనేని అర్జునరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పెరిగిన ఇంటి పన్నుల సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యను ఒక్కనెల రోజులోపు పరిష్కారిస్తామని ఆమె చెప్పారు.

# 92 ఏళ్ల వయసులో 70 వేల కోట్ల ఆస్తి.. ఇదీ 'రెడ్డి' గారి ఘనత

(వార్తాప్రభ)



సాధారణంగా వయసు పెరిగే కొద్దీ సంపాదనపై ఆసక్తి తగ్గి, విశ్రాంతి తీసుకోవాలని భావిస్తారు చాలామంది. కానీ 92 ఏళ్ల వయసులోనూ చురుగ్గా పని చేస్తూ, రూ. 70,000 కోట్ల విలువైన ఆరోగ్య సామ్రాజ్యాన్ని నిర్మించిన డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి జీవితం ఇందుకు పూర్తి భిన్నం. సంపాదనపై దృష్టి పెట్టడం కంటే ఇష్టమైన పనికి ఆశయం తోడైనప్పుడు సంపద అదే వస్తుందని ఆయన గట్టిగా నమ్ముతారు. డాక్టర్ రెడ్డికి రిటైర్మెంట్ అంటే తెలియదు. 92 ఏళ్ల వయసులో కూడా ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు ఆఫీస్‌కు వెళ్లి సాయంత్రం 5 వరకు పని చేస్తారు. ఆదివారం ఒక్కరోజే ఆయనకు విశ్రాంతి. అలుపెరగని ఈ కృషి వెనుక దేశ ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్యం అందించాలనే బలమైన ఆశయం ఉంది. చెన్నైలో జన్మించిన ప్రతాప్ రెడ్డి, స్టాన్లీ కాలేజీలో మెడిసిన్ చదివారు. ఆ తర్వాత అమెరికా వెళ్లి కార్డియాలజీలో ఉన్నత విద్యను అభ్యసించారు. విదేశాల్లో వైద్యులకు ఉన్న డిమాండ్ అప్పట్లో చాలా ఎక్కువ. అయితే, తన తండ్రిగారి కోరిక.. డాక్టర్ చదివి మాతృభూమికి సేవ చేయాలనే లేఖ.. ఆయన హృదయాన్ని కదిలించింది. 1970ల్లో అమెరికాలో స్థిరపడే అవకాశాలు ఉన్నా, ఆయన భారత్ తిరిగి వచ్చారు. ఇండియాలో ప్రాక్టీస్ చేస్తున్న రోజుల్లో, 1979లో కళ్ల ముందే సరైన వైద్య సదుపాయాలు లేక ఒక రోగి చనిపోవడం ఆయనను తీవ్రంగా కలచివేసింది. ఆ రోగిని బతికించగలననే నమ్మకం ఉన్నా, అవసరమైన సదుపాయాలు లేకపోవడం ఆయన్ను నిస్సహాయుడిని చేసింది. అప్పుడే ఆయన ఒక దృఢ నిశ్చయానికి వచ్చారు: భారతదేశంలోనే ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించే ఒక హాస్పిటల్‌ను నిర్మించాలి. ఆ మహత్తర ఆశయం నుంచే అపోలో హెల్త్‌కేర్ ఆవిర్భవించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అపోలోకు 71 హాస్పిటల్స్, 5,000 ఫార్మసీలు, 291 ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. వీటితో పాటు డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫామ్ కూడా అపోలో నిర్వహిస్తోంది.నేడు అపోలో గ్రూప్ మార్కెట్ విలువ సుమారు రూ. 70,000 కోట్లు. డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి కుటుంబం ఇందులో 29.3 శాతం వాటాను కలిగి ఉంది. ఫోర్బ్స్ అంచనాల ప్రకారం, డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి వ్యక్తిగత నికర ఆస్తుల విలువ రూ. 26,560 కోట్లు. అయితే, ఈ సంఖ్యలు ఆయనకు పూర్తి తృప్తినివ్వడం లేదు. తాను నిర్మించిన అపోలో సామ్రాజ్యం ద్వారా లక్షలాది మంది రోగులకు అందుతున్న ప్రపంచ స్థాయి వైద్య సేవలే తనకు నిజమైన సంతృప్తినిస్తాయని ఆయన చెబుతారు.92 ఏళ్ల వయసులో కూడా డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి పని పట్ల చూపే నిబద్ధత, దేశానికి సేవ చేయాలనే తపన, ఒక ఆశయంతో మొదలుపెట్టిన ప్రస్థానం ఎంతటి గొప్ప విజయానికి దారితీస్తుందో నిరూపిస్తుంది. డబ్బు కంటే ఆశయం, కృషి ముఖ్యమని ఆయన జీవితం ఒక నిదర్శనం.

# ఆపరేషన్ సిందూర్ విజయాన్ని కీర్తిస్తూ 5 వేల మందితో తిరంగా ర్యాలీ...

**● ర్యాలీకి ముఖ్య అతిధిగా గౌరవ ముఖ్యమంత్రి హాజరు...**

**● భారత్ మాతాకు జై అంటూ మారుమ్రోగేలా ఏర్పాట్లు... ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**



**విజయవాడ,మే 15 (వార్తాప్రభ) :** పహల్గామ్‌లో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా భారత సైన్యం పాకిస్థాన్‌పై చేసిన ఆపరేషన్ సిందూర్ విజయం కావాడాన్ని కీర్తిస్తూ విజయవాడ నగరంలో ఐదు వేల మందితో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ర్యాలీకి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా హాజరుకానున్నారని ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని కీర్తిస్తూ 16వ తేదీ శుక్రవారం విజయవాడలో నిర్వహించనున్న తిరంగా ర్యాలీ నిర్వహణపై గురువారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పహల్గామ్‌లో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 16వ తేదీ సాయంత్రం ఐదు వేల మందితో భారత్ మాతాకు జై అంటూ నగరం మారుమ్రోగేలా తిరంగా ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీకి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. 16వ తేదీ సాయంత్రం 5 గంటలకు స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తిరంగ ర్యాలీ బయలు దేరి బెంజ్‌సర్కిల్‌కు చేరుకుంటుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు 500 మీటర్ల జాతీయ పతాకాన్ని చేతబూని ర్యాలీలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. డిజె సౌండ్ సిస్టమ్ ద్వారా జాతీయ సమైఖ్యత సమగ్రతను చాటే విధంగా జాతీయ గీతాలను వినిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీతో పాటు ముఖ్య కూడలి లో తప్పెటగుళ్ళు, గరగర నృత్యాలు, డప్పు వాయిద్యాలు, నృత్య ప్రదర్శనలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరికి జాతీయ జెండాను అందజేసేలా చూడాలన్నారు. ర్యాలీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చల్లని త్రాగునీటి సౌకర్యం, తాత్కాలిక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అద్భుత పోరాట పటిమ చూపిన భారత త్రివిద దళాల సైన్యాధికారులు, సైనికులను కీర్తిస్తూ నిర్వహించే తిరంగా ర్యాలీ విజయవంతం చేసేందుకు నగర పౌరులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం, ఆర్‌డివో కానూరి చైతన్య, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మైలవరం లో దంచికొట్టిన వాన

**● లోతట్టు ప్రాంతాలు జలమయం ● కరెంటు లేక ఇబ్బంది పడిన జనం**






**మైలవరం,మే 15 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం పట్టణం పరిసర గ్రామాలలో గురువారం సాయంత్రం వాన దంచికొట్టింది. ఉదయం నుంచి సాయంత్రం 5. 30 గంటల వరకు ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయ్యారు.సాయంత్రం 5.45 గంటలకు ఒక్కసారిగా ఆకాశం అంతా మబ్బు పట్టి చీకట్లు కమ్మేసింది. కాసేపటికే ఉరుములు మెరుపులతో పెద్ద ఎత్తున వర్షం పడింది.గంటన్నర పాటు ఎడతెరపి లేకుండా వర్షం పడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.అయితే ఉదయం నుంచి ఎండ వేడితో ఇబ్బంది పడ్డ జనం సాయంత్రం ఊహించని రీతిలో అకస్మాత్తుగా వర్షం పడి వాతావరణం చల్లబడటంతో ప్రజలు సేద తీరారు.రైతులు మైలవరం ఏఎంసీ లో ఆరబెట్టిన ధాన్యం, మొక్కజొన్న పంటలను కాపాడుకునే ప్రయత్నంలో కొంత ఇబ్బంది పడ్డారు.

# ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి... అటా..? ఇటా..?!

**● కొందరికే పరిమితమైన ప్రెస్‌క్లబ్ అందరిదీ కాదా..? ● 2 వేల మంది జర్నలిస్టులు ఉంటే... పదుల సంఖ్యలోనే సభ్యులా..? ● జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ శాఖ అధికారుల చర్యలను ఆలపాటి అడ్డుకుంటారా..? ● యూనియన్ కు పరిమితమైన ప్రెస్‌క్లబ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందా..?**

(వార్తాప్రభ ప్రత్యేక ప్రతినిధి)



**విజయవాడ,మే 15:** విజయవాడ ప్రెస్ క్లబ్ సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న సమయంలో ప్రభుత్వం సి.రాఘవచారి మీడియా అకాడమీ చైర్మన్‌గా ఆలపాటి సురేష్‌ను నియమించడంతో సమస్య మళ్లీ మొదటికి వస్తుందనే అనుమాలు వ్యక్తమవుతున్నాయి. గత రెండేళ్లుగా ప్రెస్‌క్లబ్ అందరికీ చెందాలన్న ఉద్దేశంతో పలువురు జిల్లాకలెక్టర్, ఆర్డీవో, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు విజయవాడ ప్రెస్ క్లబ్ సాధన కమిటీ సభ్యులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. గత వారం రోజుల క్రితం జిల్లా కలెక్టర్ రాబోయే పది రోజుల్లో ప్రెస్‌క్లబ్ సమస్యను పరిష్కరిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈలోగా రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ప్రస్తుతం విజయవాడ ప్రెస్‌క్లబ్‌ను ఏ యూనియన్ అయితే తన కంబంధ హస్తాల్లో పెట్టుకొని ఇతరులకు ఎటువంటి సభ్యత్వం పొందే అవకాశం లేకుండా చేసిందో.. అదే యూనియన్‌లో కీలక బాధ్యతలు నిర్వహించన వ్యక్తికే రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవీ పగ్గాలు అప్పగించడంతో జిల్లాలోని పలువురు జర్నలిస్టులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే సదరు యూనియర్ విజయవాడ ప్రెస్‌క్లబ్‌ను తన చేతుల్లో పెట్టుకొని.. ఏళ్లతరబడి వస్తున్న రాబడిని ఇబ్బడి ముబ్బడిగా ఖర్చుచేస్తూ.. ఎటువంటి ఆడిటింగ్ నిర్వహించకుండానే నిధులు ఆ క్లబ్‌లోని కొంతమంది కార్యవర్గ సభ్యులు సొంతాని వాడుకుంటున్నట్లుగా విజయవాడ ప్రెస్‌క్లబ్ సాధన జేఏసీ తగిన సాక్షాధారాలతో రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొల్లు పార్థసారథికి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులకు సమర్పించడం జరిగింది. దీనిపై తక్షణమే విచారణ జరిపి, విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులందరికీ సభ్యత్వం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. మంత్రి పార్థసారథి, రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖ అధికారుల హామీతో ఊపిరి పీల్చుకున్న జేఏసీ సభ్యులకు ఆలపాటి సురేష్ నియామకంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎంతో మంచి జర్నలిస్టుగా పేరున్న ఆలపాటి సురేష్‌కు సి.వరదాచారి ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి రావడం హర్షణీయమే. అయితే ఆయన తన సొంత యూనియన్ వైపు మొగ్గు చూపిస్తారా..? లేదంటే.. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన అక్రిడేటెడ్ జర్నలిస్టులకు సభ్యత్వం కల్పించి.. ప్రెస్‌క్లబ్ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు ఇస్తారా..? అనే విషయంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆలపాటి సురేష్‌కు ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవిని ప్రభుత్వం ప్రకటించిన వెంటనే.. సదరు యూనియన్ నేతలు సురేష్‌కు సత్కారం చేయనే చేసేశారు. ఇప్పటి వరకూ ఆయన ఇంకా పదవీ బాధ్యతలు చేపట్టనే లేదు.. అప్పుడే అంత తొందరెంతుకు సోదరా..? అని పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అంటే.. రాష్ట్రంలోని చిన్నా...పెద్దా ఛానల్స్, వార్తా పత్రికలకు చెందిన జర్నలిస్టులందరికీ సంబంధించిన వ్యక్తే. ఆయన కేవలం ఓ ఒక్క యూనియన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కాదు.. రాష్ట్రంలోని మీడియా ప్రతినిధులందరికీ చెందిన వ్యక్తి అన్న విషయాన్ని సదరు యూనియన్ నేతలు (విజయవాడ ప్రెస్‌క్లబ్‌ను ఆక్రమించుకున్న పెద్దలు) గుర్తించాల్సి ఉంది. సి.వరదాచారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియిమితులైన సీనియర్ జర్నలిస్టు ఆలపాటి సురేష్‌కు విజయవాడ ప్రెస్‌క్లబ్ సాధన కమిటీ సభ్యుల అభినందనలు. దేశంలో, రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా జర్నలిస్టులకు సంబంధించిన ప్రెస్‌క్లబ్‌ను యూనియన్ కార్యకలాపాలు నిర్వహిస్తూ.. అక్రడేషన్ ఉన్న వారందరినీ పక్కకు పెట్టి.. యూనియన్ సభ్యత్వం ఉన్నవారిని మాత్రమే ప్రెస్‌క్లబ్ సభ్యులుగా చెలామణి అవుతున్న తీరును ఏపీ ప్రెస్ అకాడమీ నూతన చైర్మన్ ఆమోదిస్తారా..? లేదంటే.. ప్రెస్‌క్లబ్ సాధన కమిటీ కార్యవర్గ సభ్యులతో చర్చించి సమస్యకు పరిష్కరిస్తారా..? అనే విషయంలోనే ఇప్పుడు జిల్లాలోని జర్నలిస్టులు తర్జనభర్జన పడుతున్నారు. ఆలపాటి సురేష్ అదే యూనియన్‌కు చెందిన వ్యక్తి కావడంతో విజయవాడ ప్రెస్‌క్లబ్ సాధన సమితి నేతలు రాష్ట్ర సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథికి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులనై ఏదైనా ఒత్తిడి తెచ్చే అవకాశాలున్నాయా..? అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో రాష్ట్ర ప్రెస్ అకాడమీ నూతన చైర్మన్ సురేష్ ఆచితూచి అడుగు వేస్తారా..? ఇరు వర్గాలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపిస్తారా..? అన్న విషయంలో స్పష్టత రావాలని విజయవాడ ప్రెస్‌క్లబ్ సాధన సమితి అధ్యక్షులు వీర్ల శ్రీరామ్‌యాదవ్, కన్వీనర్ కే ప్రసాద్‌బాబు, కే నమ్మయ్య, ఏ వి. శ్రీనివాసరావు,చందన మధు తదితర నాయకులు డిమాండ్ చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188